# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం


కాకినాడ | సంపుటి:01 | సంచిక:83 | మంగళవారం | ఏప్రిల్ 08, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana





# అహో ఈ రామచంద్రుడి రూటే సపరేటు..!

(రామమోహన్ రెడ్డి సంపాదకులు)

-ఆ రూటు కు అడ్డొస్తే అంతే సంఘతులు...
-అన్నామో రామచంద్ర అన్న వినపడదంట
-కనకాచారికి కనికరమే ఉండదట
-కాసుల కోసం ఎన్ని కసాయి పనులైన చేస్తుంటారట
-తిరువూరు నుంచి జంగారెడ్డి గూడెం వరకు...
-తిరిగే లేదంట వీరి అక్రమ రేషన్ తరలింపుకు..
-ఆ ప్రభుత్వమైన ...ఈ ప్రభుత్వమైనా ..అడ్డే లేదంట..
-ఏ ప్రభుత్వం ఉన్నా వారి దారి రహదారేనట
-అమాత్యులకు ఆమ్యామ్యా ఇస్తే చాలట..
-ఒక్కో అధికారికి ఒక్కొక్క రేటంట..!
-ఉమ్మడి కృష్ణా పై పెత్తనం కోసం ప్రాకులాట...
-ఏలూరు జిల్లాలో యథేచ్ఛగా తరలింపు...
-దగ్గరుండి దారి చూపిస్తున్నారట అధికారులు...
-6a కేసంటే చిత్తు కాగితమే నట రేషన్ మాఫియాకు
-దారికి అడ్డొస్తే రంగంలోకి దీపు వస్తాడట..
-దీపు తలుచుకుంటే దీపాలు అరిపోవల్సిదేనట
-ఆ ఇద్దరు డిఎస్ఓ లే దండుగా నిలుస్తున్నారట...
-విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్,సివిల్ సప్లైకి వీరి సప్లై ఉందట...
-కూటమిలో కూడా పేద వాడి కూడును కొట్టేస్తుంటే...
-ఇక ఏ కలెక్టర్ ఏమి చేయలేరా...
-పేరుకే పేదవాడి బియ్యం...పోయేది పరాయి రాష్ట్రాలకు...
-ప్రభుత్వమున్నది పెద్దోడి కోసమేనా...
-పేదవాడి పై ప్రేమలేని ప్రభుత్వాలెందుకు...

## జనసేన నాయకుడైతే జనాలను దోచుకోవచ్చా...

-పేదల బియ్యం పట్టుబడితే పెద్దల పేర్లు చెబితే...
-రామలింగేశ్వరనగర్ లో రైస్ దోచేయచ్చా...
-నున్న రెడ్డి తీరే వేరు...
రెడ్డి రెడ్డి ఒకటే నంటా...
-మళ్ళీ ఆయన తెలుసా అంటూ అనడం...*ఆపెద్దలు
-పేదోళ్ల బియ్యం నొక్కేయమన్నాడా...
చేసేది తప్పుడు వ్యాపారం...
-అందుకు అండ దండ వారని భూకయింపు
-పిడిఎస్ దందాను పట్టుకునే వారు లేరా...
-పేదోడి బియ్యం పరాయిల పాలవుతుంటే...
-కృష్ణలంక సుబ్బారావు ను కట్టడి చేయలేరా...
-నున్న లో నున్నంగా చేస్తున్న నోరెత్తలేరా...


2

పూర్తి వివరాలు వచ్చే సంచిక లో





2


## ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధిద్దాం

-ఆహారపు అలవాట్లతో వ్యాధులు తగ్గించుకోవచ్చు
-ఉప్పు, వంటనూనె, చక్కెర వినియోగం తగ్గిస్తే ఆరోగ్యం పదిలం
క్యాన్సర్ రోగుల్లో మహిళలే అధికం
-రైతులు పురుగుమందుల వినియోగం తగ్గించాలి...
ప్రకృతి సాగు పెరగాలి
-ప్రతి నియోజకవర్గంలో 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి
-అమరావతిలో మెగా మెడిసిటీని నిర్మాణం...
హెల్త్ టూరిజానికి ప్రోత్సాహం
-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
-ఏ జిల్లాలో ఏ రకమైన ఆరోగ్య సమస్యలు ఉన్నాయన్నదానిపై సీఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్

## ఆర్థిక వృద్ధిలో రాష్ట్రం రెండోస్థానంపై ముఖ్యమంత్రి సంతోషం

అధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆర్థిక వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో నిలవడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌ను, అధికారులను అభినందించారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడినందుకు ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్థిక-ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులను సోమవారం సచివాలయంలో ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లా పర్యటనలో ఉన్న ఆర్థిక శాఖా మంత్రి ముఖ్యమంత్రితో భేటీకి హాజరు కాలేకపోగా... తనను కలిసిన రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, పలువురు ఆర్థిక శాఖ, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు అందించారు.

## అడవి బిడ్డలకు అండగా కూటమి ప్రభుత్వం



-ఓట్లు, సీట్లు మాకు ముఖ్యం కాదు
-గిరిజనుల సంక్షేమమే మా ప్రభుత్వ ఆశయం
-2018లో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు రోడ్ల పరిస్థితి చూసి ఆవేదన చెందా
-మూడు నెలల క్రితం రోడ్ల అభివృద్ధికి మళ్లీ వస్తానన్న మాటతో "అడవితల్లి బాట"తో మీ ముందుకి వచ్చాను
వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఏజెన్సీ అభివృద్ధి కోసం రూ. 92 కోట్లు ఖర్చు చేసింది
-కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ. 1,005 కోట్లు మంజూరు చేసింది
-అడవితల్లి రుణం తీర్చుకోవడానికి ఏం చేయాలన్న ఆలోచనతోనే "అడవితల్లి బాట" కార్యక్రమం
-గిరిజన ప్రాంతాల యువత గంజాయి సాగు వీడి పర్యాటకం వైపు దృష్టి పెట్టండి
-గిరిజనులకు అండగా నిలబడే ప్రభుత్వం మాది
-అరకు నియోజకవర్గం, డుంబ్రీగూడలో "అడవితల్లి బాట" మొదటి దశ కార్యక్రమం ప్రారంభించి, ప్రసంగించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ '

ప్రజాభూమిప్రతినిధి,డుంబ్రీగూడ

అడవినే నమ్ముకున్న గిరిపుత్రుల గురించి మనసుతో ఆలోచిస్తాం. వారి అభివృద్ధి, అభ్యున్నతి కోసం నిత్యం తపిస్తాం. మాకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదు. గిరి పుత్రుల సంపూర్ణ అభివృద్ధి, జీవనశైలి పెంపుదల ముఖ్యం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో గిరిజనుల అభివృద్ధికి రూ. 92 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే రూ.1005 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కేవలం మాటలు చెప్పి శంకుస్థాపన ఫలకాలు వేసి వెళ్లిపోవడం కాదని, వారం రోజుల్లోనే పనులు మొదలయ్యేలా, సకాలంలో పనులు పూర్తయ్యేలా చూసే బాధ్యతను తీసుకుంటామని పునరుద్ఘాటించారు.


మిగతా 2లో





# కామాంధులకు కళ్లెం వేయులేరా..!?


2




ప్రజాభూమి ప్రతినిధి,క్రైంవిజయవాడ

-చట్టాలు అంత చులకనగా ఉన్నాయా. .
-దిశ చట్టం అన్నారు దానికే దశ దిశే లేకుండా పోయింది..




-శక్తి అంటున్నారు ..నారీ శక్తికి అండగా లేదు...
-నేరాలతో నేలరాలుతుంది నారీ లోకం...
-నవ్వుల పాలవుతుంది నవీన సమాజం...
-ప్రాణాలు తీసేందుకు ట్యాగ్ లైన్ ప్రేమ...
-అక్రమ సంబంధాల ముసుగుకు పేరు ప్రేమ..
-నిర్భయ నేర్పిన నీతి ఏమిటీ...
-దిశ ఘటనతో తెలుసుకున్నదేమిటీ ..
-కొవ్వుత్తుల ర్యాలితో కొవ్వెక్కిన మృగాలు కట్టడి అవుతాయా..
-నేరమా అంటే నరాలు వణికించలేరా...
-నా దేశం ఇదేనా కోరుకునేది...
-పాశ్చాత్య సంకృతి పాడు చేస్తుందా...
-ఇంకెన్ని ప్రాణాలు పోతే పటిష్ట చర్యలు ఉంటాయి...
-ఓ ప్రేమ ఇంకెంతమందిని పొట్టన పెట్టుకుంటావే..

## పెగ్గు లేదా.. హగ్గు లేదా ..

ఒక పెగ్గు .ఒక హగ్గు ఇవ్వులే..
నా సిమ్ ఆ ఫోన్ లో సెట్ అవ్వలేదు...
అందుకే గుండెకు స్టెంట్ వేసుకున్నా...
వదలనా...వదలనా..అంటే వదల్లేదు...
నా సిమ్ కార్డు సూపర్...
ఐ ఫోన్ కయితే బలే పనిచేస్తుంది...
నా సిమ్ 5జి కాదు...6జి ...
కావాలంటే బడ్డి కొట్టును అడుగు...
ఫోన్ లకోసం వెతుకు లాటాలో ఓ సిమ్ కార్డు...
బీఎస్ ఎన్ ఎల్ సిమ్ నెట్వర్క్ కు ఎన్ని అడ్డంకులో కదా..
ఇది కామం ముసుగులో కవ్వింపులు...
ఈ కుట్రలకు ఆ కోట గదే కీలకం...
ఏమిటా సిమ్ ల బాగోతం...


రేపటి సంచికలో..

ప్రజాభూమి

## కుక్క దాడిలో మృతి చెందిన బాలుడి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గుంటూరు నగరంలో వీధి కుక్క దాడిలో మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు కె ఐజక్ కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. సీఎం ఆదేశాలతో బాలుడి కుటుంబానికి సోమవారం పరిహారం అందించారు. బాలుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కోసం 4 నెలల్లో స్టెరిలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల వీధి కుక్కలు ఉండగా, అందులో 2.03 లక్షల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తయిందని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా అదుపు చేసేందుకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీల భర్తీని తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. గుంటూరు తరహా ఘటనలు మళ్లీ తలెత్తకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.



## పలాసలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అధ్యక్షులుగా చిన్నబాబు

ప్రజాభూమి పలాస:

పలాస నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన కంచరాన చిన్నబాబు ఈరోజు మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గారిని కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆయనను అభినందించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సిస్టు గోపి, మాజీ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ సనపల సింహాచలం, కౌన్సిలర్ ప్రతినిధి అంబటి ఆనంద్, కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ ఉన్నారు

## అడవి బిడ్డలకు అండగా కూటమి ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గ్రామాల అనుసంధాన రోడ్లను నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టిన "అడవితల్లి బాట" కార్యక్రమాన్ని సోమవారం అరకు నియోజకవర్గం, డుంబ్రీగూడలో పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రూ. 1,005 కోట్లతో గిరిజన గ్రామాలను కలుపుతూ నిర్మించబోతున్న 558 రోడ్లకు సంబంధించి మొదటి దశలో పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. అడవితల్లి బాట కార్యక్రమం గిరిజన గ్రామాల రూపురేఖలు మార్చే వరకు నిరంతరం కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి శంకుస్థాపన అనంతరంపవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "నేను మాటమీద నిలబడే మనిషిని. గిరిజనులు అంటే ఓట్లు.. సీట్లు అని ఎప్పుడూ చూడను. అడవి అంటే నాకు ప్రాణం. పచ్చని చెట్లను చూస్తే మనసు పులకిస్తుంది. అడవిని నమ్ముకుని బతికే గిరిబిడ్డల బతుకులను చూస్తే ఆవేదన కలుగుతుంది. 2018 పోరాట యాత్ర సమయంలో అరకులో వారం రోజుల పాటు పర్యటించాను. ఆ సమయంలో అడవి బిడ్డల కోసం ఏదైనా చేయాలని బలంగా సంకల్పించాను. వీరి వెతలు తీర్చేందుకు అధికారం ఉంటే బాగుంటుందని, గిరిపుత్రుల కోసం అధికారం ఇవ్వమని దేవుళ్లను కోరాను. అనుకున్నట్లే ప్రజలు బలమైన నమ్మకంతో 164 సీట్లు కూటమికి కట్టబెట్టి అధికారంలో నిలబెట్టారు. మీరు పెట్టిన ఈ పెద్ద బాధ్యతను అంతే శ్రద్ధతో నిర్వర్తించాలని అనుక్షణం భావిస్తాను. మూడు నెలల క్రితం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించినప్పుడు రోడ్ల నిర్మాణం విషయంలో అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో వస్తానని మాటిచ్చాను. ఇప్పుడు అదే ప్రణాళికతో రూ. 1000 కోట్లకు పైబడి నిధులు తీసుకువచ్చి డోలీ మోతల రహిత ఏజెన్సీ సాకారానికి మీ ముందుకు వచ్చాను.గత ప్రభుత్వం నిధులను అడ్డగోలుగా వాడేసిందిగిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రోడ్లు ఉండాలి. గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో తక్కువ మంది జనాభాతో ఉంటాయి. వాటిని అనుసంధించాలనే గొప్ప సంకల్పంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం తీసుకువచ్చింది. 500 జనాభా లోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలన్న గొప్ప సంకల్పానికి ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం ఉపయోగపడుతుంది. ప్రభుత్వంలో నిధులు లేని సమయంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి గారుకూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గరకు వెళ్లి నేను అడిగిన పని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభివృద్ధికి రోడ్లు వేయాలని కోరాను. అడిగిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి రూ. 49 కోట్లు ఇవ్వడం చాలా సంతోషం కలిగించింది. అడవితల్లి బాటకు ముఖ్యమంత్రి చంద్రబాబు బలం ఇచ్చారు.నేను ఓట్ల కోసమో.. రాజకీయం చేయడం కోసమో ఇక్కడికి రాలేదు. ఓట్ల కోసం రాజకీయం కోసం అయితే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ పేర్లు చెప్పేవాడిని కాదు. పార్టీలు, ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. పార్టీల మధ్య వైరుధ్య భావాలు ఉండడం సహజం. అలా సిద్ధాంత బేధాలు ఉన్నంత మాత్రాన శత్రువులు అయిపోరు. ప్రజల అభివృద్ధి కోసం కూర్చుని మాట్లాడుకుంటే చాలా పనులు అవుతాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలోని 13,326 పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు సంబంధించిన నిధులను పెంచాం. గత ప్రభుత్వంలో ఎన్నికయిన గ్రామాల సర్పంచులు అని చూడకుండా ఆ నిధులను మంచి కోసం వారికి అందించాం. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం. అరకు వస్తున్న సమయంలో చుట్టూ కొండలు, లోయలు, టేకు మొక్కలు, జీడి తోటలు,రిసార్టులు, గిరిజన గృహాలు, పచ్చదనం చిగురిస్తున్న అందాలు కనిపించాయి. అడివితల్లికి ఏదో చేయాలన్న ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమమే అడవితల్లి బాట కార్యక్రమం. అరకు ప్రాంతం ఒక అద్భుతం. టూరిజం పూర్తి స్థాయిలో ఇక్కడ అభివృద్ధి చెందాలి. దేశం మొత్తం అరకు వైపు చూసేలా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలి. కూటమి ప్రభుత్వం అడవితల్లిబాటలో చేపట్టిన పనులు వారంలో ప్రారంభం అవుతాయి. అతి త్వరలో పూర్తవుతాయి. మారుమూల గిరిజన గ్రామాలను సైతం అనుసంధానం చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. రాష్ట్రంలో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ లేదు. ప్రస్తుతం అడవితల్లిబాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నాం. మిగిలిన గ్రామాలకు కూడా సమీపకాలంలో పూర్తి చేస్తాం.మాకు తన మన బేధం లేదురాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నిధులను ఖర్చు చేయడంలో బాధ్యతగా ఉంటాం. ఎక్కడ నిధులు ఖర్చు చేయాలి. ఎక్కడ లేదు అన్నది పూర్తిగా పరిశీలన చేశాకే ఖర్చు చేస్తాం. మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు.

## అహో ఈ రామచంద్రుడి రూటే సపరేటు...!

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

ప్రభుత్వం అనగా ఒక దేశాన్ని లేదా రాష్ట్రాన్ని లేదా సమాజాన్ని నియంత్రించి పరిపాలించే సంస్థ.ఇది ఒక నిర్దిష్ట ప్రాంతంలో, నిర్దిష్ట సమూహాముపై కార్యనిర్వాహక అధికారాన్ని వినియోగించే సమిష్టి సమూహాము. ప్రభుత్వం ప్రజలను పరిపాలిస్తుంది. ఇది రాజకీయంగా వ్యవస్థీకృత భూభాగంపై అధికారాన్ని వినియోగించే వ్యక్తి లేదా సమూహాన్ని సూచిస్తుంది. ప్రభుత్వం అనేది ఒక వ్యవస్థీకృత వ్యవస్థ, ఇది చట్టాన్ని రూపొందించేవారిని, నిర్వాహకులును, పరిపాలనా అధికారులను కలిగి ఉంటుంది. ప్రభుత్వం చట్టాలను రూపొందించి వాటిని అమలు పరుస్తుంది. ప్రభుత్వం తన అధికార యంత్రాంగం ద్వారా పాలన కొనసాగించడానికి కార్యాలయాలను ఏర్పాటు చేస్తుంది, వీటిని ప్రభుత్వ కార్యాలయాలు అంటారు. ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు సేవ చేస్తుంది.

ప్రభుత్వం న్యాయ, ఆర్థిక, వైద్య నిర్వహణ వ్యవస్థలను పటిష్ట పరచి దేశాభివృద్ధికి కృషి చేస్తుంది. ప్రభుత్వం ప్రజలకు వారి హక్కులు, బాధ్యతలు తెలియజేసి వారిని చైతన్యపరుస్తుంది. ప్రతి దేశంలో ప్రతి ప్రభుత్వానికి ప్రభుత్వ యంత్రాంగం, రాజ్యాంగం ఉంటుంది. ప్రభుత్వం అనేది ఒక దేశం లేదా రాష్ట్రాలలో ఒక నిర్దిష్ట వ్యవస్థ ద్వారా ఒక నిర్దిష్ట కాలానికి పాలించే కొంతమంది వ్యక్తుల సమూహం. ఒక దేశంలో కేంద్ర స్థాయిలో ఏర్పడిన ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వమని, రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వమని అంటారు.ప్రభుత్వం అనేది రెండు రకాలురాచరిక ప్రభుత్వం .ప్రజాస్వామ్య ప్రభుత్వం. మరి నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు ప్రజాస్వామ్య ప్రభుత్వం లో ఉంటే అన్నామో రామచంద్ర అని ఎందుకు అలమటిస్తున్నారన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మిగిలి పోతుంది. ఒక వ్యక్తి పరాయి జిల్లా నుంచి వచ్చి ఏకంగా రెండు జిల్లాల్లో యథేచ్ఛగా ఆ ప్రభుత్వం లోను ఈ ప్రభుత్వం లోను పేదవాడికి అందవలసిన ప్రభుత్వ బియ్యాన్ని నాలుగు పైసలు ఆశ చూపించి పరాయి రాష్ట్రాలకు పంపిస్తుంటే పట్టించుకునే నాథుడు కరువయ్యారని పేదలు గోడు వెళ్ల బోసుకుంటుంటే మనమున్నది ప్రజా స్వామ్య ప్రభుత్వం లోనేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

తిరువూరు ప్రధాన కేంద్రంగా చేసుకుని నందిగామ, నూజివీడు, మైలవరం, విజయవాడలో భవానిపురం ,ఏలూరు జిల్లాలో జంగారెడ్డిగూడెం ,ధర్మాజి గూడెం ,టి నర్సాపురం ,చింతలపూడి ఇలా ఉమ్మడి కృష్ణ ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలలో అనేక రహస్య ప్రాంతాల్లో డంప్ చేసి అక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు పది,పద్నాలుగు టైర్ల లారీల ద్వారా తరలిస్తూ సొమ్ము చేసుకుని పేదవాడి పొట్ట కొడుతుంటే ప్రభుత్వ అధికారులు మాఫీయా విదిల్చే ముష్ఠి కోసం మౌనంగా ఉన్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో విశేషం ఏమిటంటే బహిరంగంగానే రేషన్ లారీలు వెళ్తున్న పొరపాటున ఆపితే దీపు రంగ ప్రవేశం చేస్తాడని దీపు రంగంలోకి దిగితే ఆ ఇంట్లో దీపాలు కూడా అరిపోవాల్సిందేనన్న యదార్ధ సంఘటనలు బోలేడు ఉన్నట్లు బహిరంగంగానే చెప్పుకుంటున్న పోలీసు వ్యవస్థ కూడా అటువైపు చూడలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు తార్కాణం ఏ కొండూరు లో నడి రోడ్డుపై పట్ట పగలు జరిగిన లారీలు జీపులు సయ్యాటలే సాక్ష్యాలు గా చెప్పుకుంటున్నారు. ఇక దీపాలు ఆర్పడటం అంటే సమాజానికి మూలమైన నాలుగో స్తంభం వీరి అవినీతిని ప్రశ్నిస్తే పైశాచికంగా దాడి చేయడం వీరి అలవాటుగా అనేకమంది ద్వారా వెల్లడి అవుతుంది. ఇంత జరుగుతున్న ప్రభుత్వం లో ఉన్న కీలక వ్యవస్థలైన ఇంటిలిజెన్స్, విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ ,సివిల్ సప్లై అధికారులకు తెలియదా అంటే మొత్తం వ్యవహారం చక్కబెట్టేదే వారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. చేష్టలుడిగిన మీడియా మాఫీయా మామూళ్ల కోసం మొకరిల్లుతుంటే ఎన్ని రకాల నేరాలు ఘోరాలు చేసిన అడిగే వారు లేకుండా పోతున్నారు.గతంలో కూడా మాఫీయా డంప్ చేసిన దృశ్యాలతో సహా అధికారుల కళ్ళకు చూపించిన మాఫీయా ఇచ్చే నోట్ల కట్టలతో కళ్ళు మూసుకున్న అధికారులు యదార్థాలను ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు.గత ప్రభుత్వం ఎంతో తప్పిదం చేసిందని సీజ్ ధ షిప్ అన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అదే పార్టీ నుంచి గెలిచి కూటమి ప్రభుత్వం లో పౌర సరఫరాల మంత్రిత్వ శాఖ ను చూస్తున్న మనోహరుడు ఈ మర్మం మొత్తం తెలుసుకుని మౌనం గా ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి వీరి మౌనం వెనుక ఉన్న అంత రార్థం ఏమిటన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న గా మిగిలిపోతుంది. ఇలాంటి పరిస్థితి లో పేదవారు బ్రతుకుతున్నారా అని ఆలోచన చేస్తేనే ఆవేదనతో కుంగి పోతున్నారు అట్టడగున ఉన్న ప్రజలు. ఇక రేషన్ పట్టుబడిన తరువాత నమోదు అయ్యే 6a కేసంటే చిత్తుకాగితం లాగా కొట్టిపారేస్తున్నారు కొందరు రెషన్ మాఫీయా డాన్ లు.ఇక ఈ ప్రభుత్వాలు పేరుకే పేదవాడి సంక్షేమం కోసమని చెప్పుకుంటున్నారనే బహిరంగ చర్చ జరుగుతోంది.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధిద్దాం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్పు ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని, ఇందుకోసం ప్రతి రోజూ వ్యాయామం, యోగా, ధ్యానం చేయడంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రోజూ అరగంట వాకింగ్ చేయడం, అలాగే దైవ చింతనతో ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. మన దేశ వారసత్వ సంపద అయిన యోగాను ఇప్పుడు ప్రపంచమంతా అనుసరిస్తోందని తెలిపారు. పొగాకు, డ్రగ్స్, ఆల్కాహాల్‌ను దూరం పెడితే క్యాన్సర్, లివర్, కిడ్నీ సమస్యలు తగ్గుతాయన్నారు. జంక్ ఫుడ్, ఫాలిష్డ్ బియ్యం తినడం తగ్గించి మిల్లెట్స్, ముడిబియ్యం తీసుకోవడంతో పాటు ఆహారంలో పీచు పదార్థం, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు. జిల్లాల వారీగా హెల్త్ రిపోర్టులను సోమవారం సచివాలయంలో ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి మీడియాకు వివరించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని రూపొందించాలన్నది తమ ఆలోచన అన్న సీఎం...హెల్తీ, వెల్దీ, హ్యాపీ ఏపీ సాధనకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఉప్పు, నూనె, చక్కెర తగ్గించాలినలుగురు ఉన్న కుటుంబంలో నెలకు 600 గ్రాముల ఉప్పు వాడితే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. వంటనూనె నెలకు 2 లీటర్లు, చక్కెర 3 కేజీల కన్నా ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతి ఒక్కరూ తక్కువ ఆహారం ఎక్కువ సార్లు తీసుకోవడానికి ప్రయత్నించాలి. ఉప్పు వినియోగం తగ్గిస్తే 40 శాతం మేర గుండెపోట్లు తగ్గుతాయి. కేరళ ప్రభుత్వం షుగర్ ఫ్రీ స్కూల్ మీల్స్ ప్రకటించింది. తమిళనాడులో రేషన్ షాపుల్లో గ్లూకోజ్ టెస్టులకు స్ట్రిప్స్ ఉచితంగా ఇస్తున్నారు. ఏపీలో క్లీన్ కుక్ స్టవ్ పంపిణీ కింద అంగన్వాడీలకు గ్యాస్ స్టవ్ ఇచ్చాం. డెంగ్యూ ప్రూఫ్ హౌసింగ్ మోడల్ కింద సింగపూర్‌లో అక్కడి ప్రభుత్వం ఇళ్లకు ప్రత్యేక పెయింట్ వేసి దోమల బెడద లేకుండా చేస్తోంది. దోమలను నివారిస్తే వ్యాధులను నియంత్రించవచ్చు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రిఫుల్ యాప్ డెవలప్ చేశాం. దీనికి స్కాచ్ అవార్డు కూడా వచ్చింది. ప్రస్తుతం 4 లక్షల మంది ఈ యాప్‌ను అనుసరిస్తున్నారు.




పురుగు మందుల వినియోగం తగ్గాలిరైతులు పంటలకు పురుగు మందుల వినియోగం తగ్గించాలి. వీటి వాడకం వల్ల పంజాబ్ రాష్ట్రం క్యాన్సర్ కేపిటల్ అయింది. దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం నేడు పురుగు మందుల వినియోగంతో అనారోగ్యంపాలైంది. అందుకే మన రాష్ట్రంలోని రైతుల్లో చైతన్యం తెచ్చి ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పాఠశాల విద్య నుంచే ఆహారపు అలవాట్లపై చైతన్యం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. డిజి లాకర్‌లో హెల్త్ రికార్డులుఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ల జారీలో ఏపీ ముందుంజలో ఉంది. రాష్ట్ర జనాభాలో దాదాపు 88 శాతం మంది ప్రజలకు హెల్త్ అకౌంట్లు రూపొందించాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా 'డిజిటల్ నెర్వ్ సెంటర్' ఏర్పాటు చేస్తున్నాం.

ఫేజ్ 2 లో చిత్తూరు జిల్లా, ఫేజ్ 3లో రాష్ట్రం మొత్తం ఈ విధానాన్ని అమలు చేస్తాం. 26 నెలల్లో ఈ వర్చువల్ ఆసుపత్రులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హెల్త్ రికార్డులు రూపొందించి డిజిటల్ లాకర్‌లో పెడతాం. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని చిన్నతనం నుంచే ట్రాకింగ్ చేస్తాం. కాలాన్ని బట్టి వ్యాధులు ఎప్పుడు వస్తాయో ప్రజలకు అలెర్ట్ సందేశాలు పంపేలా రూపకల్పన చేస్తాం. మొబైల్ వైద్య వాహనాల ద్వారా ఇంటివద్దే పరీక్షలు చేయిస్తాం. డాక్టర్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా సేవలందిస్తారు.. టాటా, గేట్స్ తో కలిసి టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో వైద్య రంగంలో ముందుకెళ్తాం. ప్రపంచస్థాయి టెక్నాలజీ, ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకొస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తాం. 175 నియోజకవర్గాలకుగాను 70 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయి. లేని 105 నియోజకవర్గాల్లో 100 నుంచి 300 పడకల ఆసుపత్రులను పీపీపీ విధానంలో నిర్మిస్తాం. ఆరోగ్య సేవలను ప్రజలకు దగ్గర చేయడానికి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నియోజకవర్గాల్లో నిర్మిస్తాం. పీపీపీ విధానంలో నిర్మించి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందిస్తాం. ఆసుపత్రుల నిర్మాణానికి స్థలంతో పాటు, కొంత రాయితీ ఇస్తాం. మధ్యప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలో దీనిపై అధ్యయనం చేసి ఉత్తమ విధానాన్ని తీసుకొస్తాం. దీంతో ప్రతి నియోజకవర్గంలో హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ ఏర్పాటవుతుంది.

వ్యాధులకు సంబంధించి దేశ, విదేశాల్లో ఉండే నిపుణులను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకుంటాం. రాష్ట్రంలోని ఉత్తమ డాక్టర్లను వారికి అనుసంధానం చేసి ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాదికి ఏం చేశామన్నది సమీక్ష చేస్తాం. అమరావతిలో మెగా మెడిసిటీ ఏర్పాటురాజధాని అమరావతిలో పీపీపీ విధానంలో మెగా గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేస్తాం. కేంద్రం దేశంలో 25 మెడిసిటీలను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. అమరావతిలో మెడిసీటీ నిర్మాణంపై కేంద్రంతో సంప్రదిస్తున్నాం. దీనికి 200 ఎకరాలను కేటాయించి అందులో 100 ఎకరాలు హెల్త్ కేర్, సేవలకు 40 ఎకరాలు, రెసిడెన్షియల్‌కు 40 ఎకరాలు, కమర్షియల్‌కు 20 ఎకరాలు ఇచ్చే విధంగా విధానాలు రూపొందించారు. మెడిసిటీ ఏర్పాటుపై ఆరోగ్య శాఖ, సీఆర్డీఏ కలిసి పని చేస్తాయి. హెల్త్ టూరిజానికి కూడా ఈ మెగా మెడిసిటీ ఉపయోగపడుతుంది. జూన్ నాటికి స్క్రీనింగ్ పూర్తిఈ ఏడాది జూన్ కల్లా రాష్ట్రంలో అందరికీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి పూర్తి సమాచారాన్ని సేకరించడంతో పాటు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్చుకోవడం ద్వారా రోగాల బారిన పడే అవకాశాన్ని చాలావరకు తగ్గించుకోవచ్చు అని చెప్పడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. దీనిపై మరింత అధ్యయనం, పరిశీలన, పరిశోధన జరగాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రజల్లో కూడా అవగాహన తీసుకురావాల్సి ఉంది.' అని సీఎం చంద్రబాబు వివరించారు.

## కామాంధులకు కళ్లెం వేయలేరా...!?

ప్రజాభూమి ప్రతినిధి,క్రైంవిజయవాడ

అర్థాతురాణాం నగురుర్నబంధు!
కామాతురాణాం నభయం నలజ్జా !
విద్యాతురాణాం నసుఖం ననిద్రా, క్షుధా
తురాణాం నరుచిర్నపక్వం !!

ధనాశాపరులకు గురువు, బంధువుల పట్టింపు లేదు, కామం కళ్ళకెక్కిన వాడికి భయమూ, సిగ్గు ఉండదు. విద్యాపేక్ష కలవానికి సుఖము, నిద్ర ఉండదు. ఆకలిగొన్న వానికి రుచి గూర్చి, ఉడకటం గురించి ఆలోచన ఉండదని వేదాలలో చెప్పబడిన విధంగా ..నేడు కామంతో కళ్ళుమూసుకుని పోయిన వారు కీచకులుగా,నయవంచ కులుగా మారి నారీ లోకాన్ని నరకానికి చేరుస్తున్నారు. ఆడది అర్ధరాత్రి ఒంటరిగా తిరగగలిగిన ప్పుడే ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్లని ఆనాడు అన్న దానికి భిన్నంగా అర్ధరాత్రి అపరాత్రి కాకుండా అంతరిక్షంకి వెళ్లి వస్తున్న ఆడది అభద్రతా భావంలో బ్రతకడం తప్ప హాయిగా జీవించే హక్కు లేకుండా పోతుందనేది నిత్య సత్యం గా నిలుస్తోంది. అక్షరాస్యత లేని రోజుల నుంచి అత్యంత మేధా సంపత్తి గలిగిన స్థాయికి చేరిన నేపథ్యంలో రంగం ఏదయిన ఊసర వెల్లి లాగా రంగులు మార్చే నరరూప రాక్షసులు ఆడవారిపై అతికిరాతంగా ,అత్యంత దారుణంగా అఘాయిత్యాలకు పాల్పడుతుంటే ఈ అరాచకత్వానికి అడ్డుకట్ట వేయలేని నిస్సహాయక స్థితిలో ఉన్నామనే ఆలోచన చేస్తుంటూనే ఆవేదన చెందుతోంది అబల.

ముఖ్యంగా నవ్యాంధ్రప్రదేశ్ లో నానాటికి నారీమణులపై నేరరమయ సంఘటనలు ఓ వైపు కలచి వేస్తుంటే కొందరు మహిళలు కూడా నేరాల్లోకి చొరబడుతున్నారు. ప్రేమ అనే వ్యామోహం లో పడి పుట్టిన పిల్లలను సైతం పైశాచికంగా ప్రాణాలు తీసేస్తున్నారు.

ఆయితే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు చట్టాలు ఎన్నో ఉన్నా అవి చెప్పుకోవడానికే తప్ప ఆచరణలో కనబడకపోవడంతో అవి అపహాస్యం అవ్వక తప్పడం లేదుగత ప్రభుత్వం దిశ అనే చట్టాన్ని తెచ్చి దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసి కొంత ఏదో చేయాలని భావించిన చట్టాన్ని చట్టబద్ధత చేయించడం లో విఫలమైందని చెప్పాలి.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సాంకేతికత ద్వారా సమూల మార్పు తీసుకుని రావాలని చూస్తున్న ఎక్కడో ఒక చోట ఏదో ఒక సంఘటన సమాజాన్ని బాదిస్తూనే ఉంది.

కేవలం ప్రేమ అన్న ట్యాగ్ లైన తో ఎన్నో జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి వ్యామోహం కోసం ప్రేమ ముసుగు వేసుకుని పాశ్చాత్య సంస్కృతి కి అలవాటు పడి ఆరు నెలల చిన్నారి నుంచి అరవై నెలల వయసు ఉన్న వారిని కూడా వదలని స్థితిలో ఈ కామాంధులు ఉన్నారు. అలాగే నేడు అక్రమ సంబంధాలకు కూడా ప్రేమ అన్న ముసుగు తొడిగి అమాయకుల జీవితాలను అభాసుపాలు చేస్తున్నారు.దేశం నివ్వెర పోయిన నిర్భయ ఘటన ,దిశ ఘటన లు చూసి కూడా ఈ ప్రభుత్వాలు ,ఈ సమాజం ఏమి నేర్చుకున్నది అంటే అందుకు అంతుచిక్కని సమాధానమే వస్తుంది. ఇన్ని రకాల నేరాలు ఘోరాలు జరుగుతుంటే కొవ్వొత్తుల ర్యాలీ చేస్తే ఆ ఆత్మలకు శాంతి కలుగుతుందని ఆశించడమే తప్ప ఆ క్రూర మృగాలకు సరైన శిక్ష పడే అవకాశాలు ఆలస్యంగా ఉండటంతో ఇంకా అకృత్యాలు జరుగుతూనే ఉన్నాయి.దేశంలో ఎన్నో నేరాలను ,ఎన్నో సంఘటనలను ఎన్నో సవాళ్ళను ధీటుగా ఎదుర్కొంటున్న మన పోలీస్ కు ఈ అఘాయిత్యాలకు అడ్డుగట్ట వేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారా అంటే అది పొరపాటే అవుతుందని చెప్పాలి. ఇదే పరిస్థితి కొనసాగితే ఇంకెన్ని ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చూడాల్సి వస్తుందో వేచిచూడాలి మరి.

## ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మంచి ఆహార అలవాట్లతో పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ప్రపంచం ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణ, ప్రాధాన్యత పై రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్యం మరియు మనుగడను పెంపొందించడంతో పాటు ప్రసూతి, శిశు మరణాల పై అవగాహన కల్పించేలా జిల్లాలో మాతా శిశు సంరక్షణ, సంక్షేమ సేవలు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా గర్భదారణ, ప్రసవ సమయబీపంలో మహిళలు, పుట్టిన నెల లోపే శిశువులు మరణించం దురదృష్టకరమన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా నవజాత శిశువుల మరణాలను తగ్గించే లక్ష్యాలకు చేరువ కావాలన్నారు. జిల్లా లోని గ్రామీణ, పట్టణ ప్రాంత పరిధిలోని ఆరోగ్య కేంద్రాల పరిధిలో మాతా శిశు సంరక్షణ ,ఆరోగ్యం పెంపొందించేందుకు తీసుకోవలసిన చర్యలతో పాటు మాతా శిశు మరణాల నివారణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అవగాహన పోస్టర్ కార్యక్రమంలో డిఆర్వో ఎం లక్ష్మీ నరసింహం, డిఆర్డిఏ పిడి నాంచారయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.యం.సుహాసిని, డిప్యూటి డియంఅండ్ హెచ్వో డా. ఉషారాణి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారిణి జి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ల్యాప్టాప్ లను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాభూమిప్రతినిధి, మచిలీపట్నం:

రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే లాప్టాప్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దివ్యాంగులను కోరారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 5 మంది దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా లాప్టాప్ లు పంపిణీ చేశారు. లాప్టాప్ లు పొందిన వారిలో కనుపర్తిపూడి రోహిత్, కాగిత విష్ణు సాయి, సింధు నాగబాబు, నోతక్కి కృష్ణకుమారి, జరుగు సుమతి ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత లాప్టాప్లను అందరూ సద్వినియోగం చేసుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు పాల్గొన్నారు.

## కార్మికులను రెగ్యులర్ చేస్తే ఆప్కాస్ రద్దును స్వాగతిస్తాం

**-గుత్తేదారులకు అప్పగిస్తే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు**

**-ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి జగదీష్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్నో సంవత్సరాలుగా పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసిన తర్వాతే అప్కాస్ రద్దు చేయాలని... అలా చేయకుండా ఆప్కాస్ ను రద్దుచేసి గుత్తేదారులకు అప్పగించాలని ప్రభుత్వం చూస్తే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులందరిని కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి జగదీష్ పేర్కొన్నారు. అప్కాస్ రద్దు చేయడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులు సోమవారం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ చాంబర్ ముందు ఆందోళన చేసి, కమిషనర్ సంఘం శ్రీనివాసులు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ, పురపాలక సంఘంతో పాటు వివిధ శాఖల్లో లక్షలాది మంది కార్మికులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం కార్మికులను పర్మినెంట్ చేయకపోయినా అప్కాస్ విధానాన్ని తీసుకుని వచ్చి కాస్తా ఉపశమనం ఇచ్చిందన్నారు. అధికారంలోకి వస్తే కార్మికులకు అన్ని విధాలా న్యాయం చేస్తామని హామీలపై హామీ ఇచ్చి అధికారాన్ని చేపట్టిన చంద్రబాబు ఆప్కాస్ ను రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు పొరుగు సేవల సిబ్బందిని నియమించుకునే అధికారం కల్పిస్తూ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోవడమే కాకుండా దానికి సంబంధించి ఉత్తర్వులను చకచకా ఇచ్చి అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇదే జరిగే లక్షలాదిమంది కార్మికులకు అన్యాయం చేయడమేనన్నారు. వెంటనే మంత్రివర్గ నిర్ణయాన్ని, ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఆప్కాస్ వల్ల కార్మికులకు ప్రైవేట్ ఏజెన్సీల బెడద లేకుండా పోయిందన్నారు. కార్మికులకు ప్రతినెలా వేతనాలు అందడమే కాకుండా పీఎఫ్, ఈ ఎస్ఐ చాలా నిధులు దుర్వినియోగం కాకుండా ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తే కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదన్నారు. దళారులే ఇష్టారాజ్యంగా మారి వారి చేతుల్లో కార్మికులు నిత్యం వేధింపులు, అక్రమ తొలగింపులు వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే కార్మికుల శ్రమతోనే సాధ్యమవుతుందన్న విషయాన్ని మంత్రులు గ్రహించాలన్నారు. పురపాలక సంఘాల్లో ప్రజా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షించడానికి మున్సిపల్ కార్మికులు ఎంతగానో శ్రమిస్తున్నారని, వారి ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా కార్మికులు పనిచేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. కరోన విపత్కర సమయంలో కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పరిసరాల పరిశుభ్రత పై ప్రాధాన్యత చూపారని గుర్తు చేశారు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేయడం జరిగిందని, ఆ సమయంలో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సైతం సమ్మె శిబిరానికి వచ్చి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. నాడు కనిపించిన కార్మికుల సమస్యలు అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి నేతలకు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఆప్కాస్ రద్దుచేసి కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించవద్దని, అలా జరిగితే కార్మికులు నరకం చూడాల్సి వస్తుందని అందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి కుటుంబాలు వెలుగు నింపాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, ఆనంద్, రామ చంద్ర, గుర్నాధ్, మూర్తి, లక్ష్మమ్మ, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, నాగలక్ష్మి, శంకర్ తో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



## సంపద సృష్టి, వృద్ధిరేటుపై దృష్టిపెట్టడం ముఖ్యం- ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త లక్ష్య సాధనకు కృషిచేయాలి

**- ఎంఎస్ఎంఈలను పెద్దఎత్తున ప్రోత్సహించాలి**

**- సమాజ అవసరాలకు అనుగుణంగా విధుల నిర్వహణ ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు, సమాజ అవసరాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని.. సంపద సృష్టి, వృద్ధిరేటుపై ప్రతి శాఖ అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక కుటుంబం –ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని ముందుకు తీసుకెళ్తూ ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలన్నారు. ఎంఎస్ఎంఈలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని, పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను, పథకాలను సద్వినియోగం చేసుకునేలా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అధికారులు సమాజ అవసరాలకు అనుగుణంగా విధులను చిత్తశుద్ధి, నిబద్ధతతో నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ నెల 10న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047, వృద్ధి ఇంజన్లపై జిల్లా, డివిజన్, మండలస్థాయి అధికారులకు వర్క్షాప్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

### జిల్లాస్థాయి పీజీఆర్ఎస్కు 152 అర్జీలు:

సోమవారం జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జ్యోతి తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం కార్యక్రమానికి 152 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 76, పోలీస్ శాఖకు 16, మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖకు 10 అర్జీలు, పంచాయతీరాజ్కు సంబంధించి 6 అర్జీలు వచ్చాయి. గృహ నిర్మాణానికి 5 అర్జీలు రాగా డీఆర్డీఏ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, విద్యా శాఖలకు నాలుగు చొప్పున అర్జీలు వచ్చాయి. ఉపాధి కల్పన, మార్కెటింగ్, ఏపీసీపీడీసీఎల్, వ్యవసాయం, సహకార సొసైటీ, కార్మిక, సర్వే శాఖలకు రెండు చొప్పున, ఎండోమెంట్, వైద్యఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, ఏజీ జెన్కో, ఫుడ్ కంట్రోల్, సాంఘిక సంక్షేమ గురుకులాలు, గ్రామీణ నీటి సరఫరా, కాలుష్య నియంత్రణ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, బ్యాంకింగ్ సేవలు, సీఆర్డీఏ విభాగాలకు ఒక్కో అర్జీ వచ్చాయి. అర్జీలను నిర్దేశ గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని.. ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సాధికార సారథులు నియామకం పై అవగాహన సదస్సు

ప్రజా భూమి గండేపల్లి.



పార్టీలో కుటుంబ సాధికార సారథుల పేరిట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడించారు.జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గండేపల్లి మండల కుటుంబ సాధికార సారధుల నియామకంపై అవగాహన సదస్సు మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రతి 60 కుటుంబాలకు ఈ సాధికార సారథి ఇన్ఛార్జ్?లుగా ఒక పురుషుడు,ఒక స్త్రీ మూర్తి వ్యవహరిస్తారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారథులు పని చేస్తారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతి కుటుంబానికి సంక్షేమం అభివృద్ధి చేరాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారని దీనికి అనుకూలంగా పక్కా వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇంచార్జ్?లు అందరినీ కుటుంబ సాధికార సారథులుగా పిలుస్తామని తెలిపారు. సాధికార సారథులుగా పురుషులతో సమానంగా మహిళలతూ సమ ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథి విభాగం ఉంటుందన్నారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకు ఈ విభాగం పని చేస్తుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్యదొర, అడబాల భాస్కరరావు, కుంచే రాజా, కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, పాలకుర్తి ఆదినారాయణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవిల్లి రాజు, యర్రం శెట్టి బాబ్జి, కొల్లి త్రిమూర్తులు, తెల్లగరెడ్డి ప్రకాష్, దార్ల%శీ%క నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్బంగా రేఖపల్లి లో అవగాహన ర్యాలీ.

ప్రజాభూమి,వి.ఆర్.పురం.



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్బంగా కూనవరం, రేఖపల్లి పిహెచ్సి వైద్యుడు అనీల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య కరమైన ప్రారంభం –ఆశా జనక భవిష్యత్ అను నినాదంతో ర్యాలీ చేశారు. రేఖపల్లి జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈసందర్బంగా డాక్టర్ అనీల్ కుమార్ మాట్లాడుతూ తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్యం, మనుగడను పెంపొందించడానికి, నివారించదగిన ప్రసూతి, శిశు మరణాల గురించి అవగాహన పెంచడానికి, ప్రపంచవ్యాప్త పిలుపు మేరకు గర్భధారణ సమయంలో అధిక–నాణ్యత సంరక్షణ, మహిళలు మరియు శిశువులకు ప్రసవానంతర సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ స్వర్ణలత, పీహెచ్ఎన్ భద్రకాళి, హెచ్వి పున్నమ్మ, ఏఎన్ఎం లు చంద్రమ్మ, అనూష, బీమామ్మ, హెచ్ ఏ శ్రీనివాస్, మంగ సిహెచ్ఓ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 10నాటికి హంద్రీనీవా కాలువ వెడల్పు: పనులన్నీ పూర్తి చేయడమే లక్ష్యం

**- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రధాన కాలువ వెడల్పు పనులకు రూ.3,800 కోట్లు కేటాయింపులు చేశాం**

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటే ఇది ఒక ఇంజనీరింగ్ ఛాలెంజ్..**

**- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ వెడల్పు పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 10వ తేదీకి డెడ్ లైన్ విధించారని, అప్పటిలోపు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. సోమవారం ఉరవకొండ – అనంతపురం మెయిన్ రోడ్డులో ఉరవకొండ పట్టణం వద్దనున్న హంద్రీనీవా కాలువ నుండి రాగులపాడు రోడ్డు వరకు 35వ ప్యాకేజీ కింద హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఉరవకొండ వద్ద నుంచి రాగులపాడు వరకు హంద్రీనీవా ప్రధాన కాలువపై అధికారులతో కలిసి మంత్రి పర్యటించి పనులను సమగ్రంగా పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతో 2014-19 మధ్యలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆ రోజున శరవేగంగా 40 శాతం పనులను పూర్తిచేస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చినటువంటి ప్రభుత్వం కనీసం ఒక గంప మన్ను కూడా కాలువ మీద తీసేయలేదన్నారు. తాము మళ్లీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపురం జిల్లాపై ఉన్న ప్రత్యేక ప్రేమ, అభిమానంతో బడ్జెట్ కేటాయింపులపై చర్చ జరుగుతున్నప్పుడు చరిత్రలో ఎన్నడూ లేనటువంటి నిర్ణయాన్ని తీసుకోవడానికి సీఎం మాకు ప్రోత్సాహం ఇచ్చారన్నారు. ఒక ప్రాజెక్టు మీద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా దాదాపు రూ.3,800 కోట్ల కేటాయింపులు ఎప్పుడూ జరపలేదన్నారు. ఒక పోలవరం మినహా రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు ఒక బడ్జెట్లో జరిపినటువంటిది ఎక్కడా కూడా లేదన్నారు. తెలంగాణ, దక్షిణాది భారతదేశంలో ఏ ఒక్క సింగల్ ప్రాజెక్టుకు ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు జరగలేదన్నారు. ఈ ఏడాది మార్చి 15 – 20వ తేదీ మధ్య బడ్జెట్ అప్రూవల్ పూర్తి చేసుకుంటే, అప్పటికే సన్నద్ధత పనులు పూర్తి చేసుకుని 20 రోజుల్లోనే పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. పెద్ద ఎత్తున పనులు ప్రారంభమయ్యాయని, అనంతపురం జిల్లాలో 82 కిలోమీటర్ల మేర ఉన్న హంద్రీనీవా కాలువలో 12 కిలోమీటర్ల కాలువ వెడల్పు పనులు ఇప్పటికే పూర్తిస్థాయిలో చేసేయడం జరిగిందన్నారు. 10 నుంచి 15 శాతం పని ఇప్పటికే పూర్తయిందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 10వ తేదీకి డెడ్ లైన్ విధించారన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ, కాంట్రాక్టర్లు అందరూ కూడా ఇదే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటే ఇది ఒక ఇంజనీరింగ్ ఛాలెంజ్ అన్నారు. 20 ఏళ్ల పాటు కాలువలో ఎంత మట్టి ఎత్తివేశామో.. దాంట్లో 60 – 70 శాతం మట్టిని ఇప్పుడు తీయాల్సి వస్తుందన్నారు. 7 మీటర్ల కాలువని పెంచుతున్నామని, 12 మీటర్ల నుంచి 19 మీటర్ల వెడల్పు వరకు చేసుకుంటున్నామని, 20 సంవత్సరాలలో జరిగిన పనిని 70 రోజుల్లో పూర్తి చేసేలా ప్రణాళిక వేయడం జరిగిందన్నారు. జూన్ 10వ తేదీకి రెండు నెలల సమయం ఉందని, 60 రోజుల్లో 80 శాతం పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. . రాష్ట్ర ముఖ్యమంత్రి రావాలని పనులు ఎక్కడా ఆపలేదని, ఆయనే పనులు ప్రారంభించాలని, ఆగరాదని చెప్పారని, అమరావతిలో కూర్చుని పనులను ముఖ్యమంత్రి సమీక్ష చేస్తున్నారని, గత ప్రభుత్వానికి, మా ప్రభుత్వానికి అదే తేడా అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ నాగరాజు, ఎస్ఈ రాజ స్వరూప్ కుమార్, ఈఈ శ్రీనివాస్ నాయక్, డిఈ పివి.రమణ, జెఈ భాస్కర్, రాఘవేంద్ర, గౌస్ భాష, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు గ్రామంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలలో ఎంపీలు పార్థ, అంబిక

ప్రజా భూమి, హిందూపురం రూరల్

సోమవారం హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం కోడూరు గ్రామంలో వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలలో శ్రీరాముల వారి రథోత్సవ కార్యక్రమం నందు పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, రథోత్సవంలో పాల్గొన్నారు. హిందూపురం నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ స్థలం ఆక్రమణ పై పాడాలో ఫిర్యాదు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణికి కౌన్సిలర్ అల్లవరపు నగేష్ రెండు పిర్యాదులు అందజేశారు. అందులో మొదటిది పిఠాపురం పట్టణంలో ఈ మధ్య కాలంలో సుప్రీంకోర్టు ఆర్డినెన్స్ కి విరుద్ధంగా ఎక్కడ పడితే అక్కడ ఫ్లెక్సీలు కట్టేశారని, దానివల్ల పర్యావరణానికి ముప్పు అంతే కాకుండా దానివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మధ్య పిఠాపురం మెయిన్ రోడ్డులో బస్ స్టాప్ పైన గాలిలో ఫ్లెక్సీలు పెట్టారని, అవి గాలికి విరిగి ప్రజలు పైన పడే విధంగా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించి, ఫ్లెక్సీలు క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. ఆర్టీసీ కాంప్లెక్స్ దాటిన తరువాత ఆంజనేయ స్వామి ఆలయం వెనుక పురపాలక సంఘం స్థలం ఆక్రమించి ప్రైవేటు వ్యక్తులు నాలుగు షాపులు కట్టడం జరిగిందన్నారు. అవి పురపాలక సంఘం అధికారులు తమకు తెలియదు అని చెప్పటం శోచనీయమన్నారు. అందుకే వాటి పైన కూడా పి.జీ.ఆర్.ఎస్ లో పిర్యాదు చేయటం జరిగిందన్నారు.

## దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైందవ ర్యాలీ

ప్రజాభూమి, జీలుగుమిల్లి



మండల కేంద్రం జీలుగుమిల్లిలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా స్థానిక దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జై శ్రీరామ్ అంటూ నినాదాలతో హైందవ బైక్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు పాముల వరప్రసాద్, నేలటూరి సత్యం మాస్టర్ మాట్లాడుతూ సత్యం, ధర్మం, నిబద్ధతలో మార్గదర్శకుడైన శ్రీరామచంద్ర ప్రభు ప్రపంచానికి ఆదర్శ పురుషుడని కొనియాడారు. శ్రీరామ అనే మధురమైన పదం ప్రపంచంలో మరేదీ లేదన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన శ్రీరామనవమిని ప్రతి హిందువు ఘనంగా జరుపుకుని గర్వంగా జీవించాలి అన్నారు. అంతకు ముందు తాటి ఆకులగూడెం, జీలుగుమిల్లి శ్రీ కోదండ రామాలయంలో నవమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా పాలు ప్రముఖులను కలిశారు. ఈ కార్యక్రమంలో గెడ్డం వీరబాబు, భూషి మధుబాబు, చెటగోపం నరసింహారావు, దాస్యం నవీన్, బట్టు గోపి, కోరం చెన్నకేశవులు, విద్యాసాగర్ వీర్నాల పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పొగాకు బేరను దగ్ధం: రైతుకు ఐదు లక్షలు నష్టం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ప్రమాదవశాత్తు పొగాకు బారును అగ్నికి ఆహుతి అయినట్లు స్థానికులు తెలిపారు. వారి కథనం ప్రకారం జీలుగుమిల్లి మండలం లోని ములుగులంపల్లి పంచాయతీలో గల ఊడ శ్రీనివాసరావు పొగాకు పొయ్యిలో క్యూరింగ్ చేస్తూ ఉండగా పొగాకు ఆకులు పైపులు పై పడి మంటలు చెలరేగినట్లు చెప్పేరు. వెంటనే జంగారెడ్డిగూడెం ఫైర్ స్టేషన్ కి సమాచార ఇవ్వడంతో మంటలను అదుపులోని తీసుకొని వచ్చారు. మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందుకుండగా ఆపగలిగినట్లు తెలిపారు. దీంతో రైతుకు సుమారు 5 లక్షల రూపాయల వరకు నష్టం వాటిలినట్లు చెప్పారు.

## బిజెపి ఏజెన్సీ ప్రాంతంలో బలోపేతం చేయాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాత్ ప్రసాద్

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయిలోకి తీసుకొని వెళ్లాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్రాత్ ప్రసాద్ అన్నారు. ఏప్రిల్ 6 వ తేదీన భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్బవా దినోత్సవ సందర్భంగా, జీలుగుమిల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహింప చేశారు. అధ్యక్షులుకొండపల్లి ప్రసాద్ , మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు ప్రధాన కార్యదర్శి పులగం వెంకటసుబ్బారెడ్డి , బీసీ మోర్చా గెడ్డం రామకృష్ణ , వైస్ ప్రెసిడెంట్ బుగ్గల శివరామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరింపజేశారు.

## ఆర్టీసీలో చిన్న స్థాయి ఉద్యోగులపై అధికారులు వేధింపులకు గురి చేయడం సరికాదు

### - జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి




ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీలో వైసిపి వాసన ఇంకా పోలేదని ఆర్టీసీ విజయవాడ జోనర్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ సంస్థ పై వస్తున్న కథనాలను మీడియా సమావేశంలో ఆయన ఖండించారు. ప్రజా రవాణా సంస్థ చాలా బలమైందని, వైసీపీ ప్రభుత్వంలో ఉన్న అధికారులే నేటికీ కొనసాగుతుండడం వల్ల అనేక ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. జనవరిలోనే ఆర్టీసీ లో కొత్తగా 80 బస్సు సర్వీసులు రోడ్డు ఎక్కాల్సి ఉండగా, రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల అవి ఆర్టీసీ డిపోలకే పరిమితం అవుతున్నాయన్నారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్ కి ఐపీఎస్ అధికారి నీ నియమిస్తే ఆర్టీసీ సంస్థ ముందుకు వెళుతుందని తెలిపారు. ఆర్టీసీ లో నష్టం వాటిల్లడానికి గత వైసీపీ ప్రభుత్వం లోని కొందరి అధికారులే కారణమన్నారు. వర్క్ షాపుల్లో, స్టోర్సుల్లో, విజిలెన్స్ నిఘా పెంచాలని, ఆర్టీసీ లో ఇకనుండి జోనల్ చైర్మన్ గా ఉన్న తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఆర్టీసీలో సంపద సృష్టించే చిన్న స్థాయి ఉద్యోగులు, కార్మికులపై అధికారులు వేధింపులకు గురి చేయడం సరికాదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఆర్టీసీలో అంతులేని అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆర్టీసీ స్థలాలను తక్కువ ధరలకే కేటాయించారని ఆరోపించారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వేలేరుపాడు

భారతీయ జనతా పార్టీ నలభై ఆరోవ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని వెలేరుపాడు మండల అధ్యక్షులు ఓలేటి, బాలకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని మేడేపల్లి, కమ్మరిగూడెం, రుద్రమకోట గ్రామాలలో భారతీయ జనతా పార్టీ 46, వ ఆవిర్బవ దినోత్సవం సందర్బంగా జండాను కార్యకర్తల మధ్యన ఎగుర వేశారు, ఈ సమావేశాన్ని ఉద్దేశించి బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఓలేటి.బాలకృష్ణ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ మొదట ఇద్దరు ఎంపీలు మాత్రమే గెలుపొందినా నిరుత్సాహ పడకుండా, అటల్ బిహారి వాజ్ పాయ్ ఆధ్వర్యంలో దైర్యంగా ముందుకు నడిచిందని, కానీ ఈరోజు ప్రధానమంత్రి సారథ్యంలో అదే బీజేపీ రెండువందల నలభై సీట్లు సాధించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు, అదే విదంగా బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం దేశానికి అనేక రకాలైన సేవలు అందిస్తుందని, ఉత్తర్ ప్రదేశ్ లో రామజన్మ భూమి,ముష్కర మూకల మీద సర్జికల్ స్ట్రైక్, వందే భరత్ ఎక్ప్రెస్,నోట్ల రద్దు,ఇటీవల వక్ఫ్ బిల్లు,ప్రధాన్ మంత్రి జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి పల్లెటూరులో ప్రతి ఇంటికి కుళాయి,ప్రధానమంత్రి అవాస్ యోజన కార్యక్రమంలో పేద వారికి సొంత ఇంటి కలను నెరవేర్చారు,ముద్ర పథకం ప్రవేశబెట్టి చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారికి చేదోడు నందించారు,ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, మేక్ ఇన్ ఇండియా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు ఈ దేశ ప్రజలకు బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఈ పది ఏళ్లలో అందించారని, పోలవరానికి భారీ ఎత్తున నిధులు,అమరావతికి నిధులు, త్వరలో అమరావతికి మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన కార్యక్రమానికి వస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్య కర్తలు తపన ప్రతినిధి బద్దుల. శివరామ్ ప్రసాద్, బీజేపీ అభిమానులు పాల్గొన్నారు.



## బిజెపిని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం

### బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ రాజు

ప్రజా భూమి, కామవరపుకోట



బిజెపిని గ్రామస్థాయిలో బలేపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ రాజు అన్నారు. ఈరోజు 45 వ బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను కామవరపుకోట మండలం లో ని జీలకర్రగూడెం గ్రామం లో మండల నూతన అధ్యక్షులు ఎస్ఆర్ఆర్ ఎల్ఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఏలూరు జిల్లా బీజేపీ ఉపాధ్య క్షురాలు పి వి రామలక్ష్మి మరియు చింతలపూడి నియోజకవర్గ బీజేపీ కన్వినర్ ఒంటెద్దు ఏసు వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ రామలక్ష్మి మాట్లాడుతూ ఈ సారి పార్టీ ఆవిర్భావ దినోత్సవం మరియు శ్రీ రామ నవమి ఒకే రోజు రావడం ఇదే సమయానికి నూతన అధ్యక్షులుగా రాజు ఉండటం ఎంతో శుభసూచకంగా భావిస్తున్నా నన్నారు. నూతనంగా మండల అధ్యక్షులు గా ఉండటం చాలా శుభపరిణామం గా భావిస్తూ రానున్న రోజుల్లో మండలంలో పార్టీ బలంగా అభివృద్ధి చెందడానికి శరివేగంగా పనిచేయాలి అన్నారు. ఈ ప్రాంతంలో వీరికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని అన్నారు. ఒక పదునైనా ఆయుధం గా ఉపయోగపడతారు ఆశాభావం వ్యక్తం చేశారు. చింతలపూడి నియోజకవర్గ కన్వినర్ ఒంటెద్దు ఏసు వరప్రసాద్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల బీజేపీ అధ్యక్షులు బాహుబలెంద్రుని బాల వర్ది రాజు, మండల బీజేపీ కిసాన్ మోర్చా ప్రెసిడెంట్ ఘంటా సురేష్ , బీజేపీ సీనియర్ నాయకులు నల్లూరి శివ రామకృష్ణ ,బీజేపీ మండల జనరల్ సెక్రటరీ జెర్రిపోతుల లక్ష్మీ పతి , సీనియర్ బీజేపీ నాయుకులు బాహుబల్లెంద్రుని రంగపతి రాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయుకులు సుబ్రహ్మణ్యం మరియు, బాహుబలెంద్రుని కాసు రాజు, మురళి వర్మ ,మండలమైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ నాగూర్ ,యువ మోర్చా నాయుకులు డి. భాస్కర్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెంపు..సామాన్య ప్రజలు గుండెలు బేజార్

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో అంతంత మాత్రమే ఉన్న కుటుంబాల పరిస్థితి దయానియంగా మారే ప్రమాదం ఉందని ఏజెన్సీ ప్రాంతపు వాసులు వాపోతున్నారు. కట్టెల పొయ్యిలు, ఊదురు గొట్టాలు, బొగ్గులు పోయిలకు పని కల్పించే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పోలిస్తే ఏజెన్సీ ప్రాంతాలలో గ్యాస్ వాడుకున్న తక్కువగానే ఉన్నప్పటికీ గ్యాస్ ధరల పెంపు, మరో పక్కన పెట్రోల్ ఉత్పత్తులు పెంపుపై సామాన్యులకు నడ్డి విరిగి పరిస్థితి నెలకొంది. కనివిని ఎరుగని రీతిలో ఇంత భారీ స్థాయిలో పెంచిన దాఖలు లేపట్టు లేవని పలువురు వృద్ధులు వాపోతున్నారు. మూలను పడ్డ సైకిల్ కు రిపేర్లు చేయించుకునే పరిస్థితి నెలకొందని ఈ రేట్లు చూసిన సామాన్యులు గగోలు పెడుతున్నారు. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరు వారి సామర్థ్యాన్ని బట్టి ఏదోకు వాహనం కొనుగోలు చేస్తూ చిన్న చిన్న పనులు వ్యాపారాలు చేసుకుంటున్నారు. అమౌంట్ ఇంకా పెరిగిన పెట్రోల్కు మాటారుసైకిల్ ని పక్కన పెట్టే పరిస్థితి నెలకొందని పలురు వాహనదారులు గుగోలు పెడుతున్నారు. ఇదివరకు రేట్లు పెరిగిన ఆరోజు అవసరాన్ని బట్టి తెలుసుకుని వేరే తప్ప ఇప్పటిదాకా యూట్యూబ్ చానల్స్ వార్తా చానల్స్, ఫేస్బుక్కులు, ట్విట్టర్లు వంటివి అతి సామాన్యుల వద్దకు చేరాయి. దీంతో ఎప్పటి పరిస్థితి అప్పుడు తెలుసుకుంటూ కాలానుగుణంగా దేజీవనాలు సాగిస్తున్నారు . ఈ నేపథ్యంలో ఈ రాత్రి నుండి రేట్లు పెరిగితే అనడంతో ఒక్కసారిగా గుండెలు గుబెల్మంటున్నాయ్ అని వాపోతున్నారు. ఎల్పీజీ సిలిండర్‌పై రూ. 50 పెంపు ఉజ్వల పథకం సిలిండర్లపైనా రూ. 50 పెంపు పెరిగిన ధరలు రేపటి నుంచి అమలు. దేశ వ్యాప్తంగా పెట్రోల్ ధరలు పెంపుదేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం పెంచింది. దీంతో లీటర్ పెట్రోల్, డీజిల్ పై రూ. 2 చొప్పున ధరలు పెరిగాయి.

## పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి..

**ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి..**

**అర్జీలు రీఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలి**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలు రీఓపెన్ కాకుండా వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తోపాటు ఎస్పి కె ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్, కలిసి కలిసి అర్జీలు స్వీకరిం చారు. జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా శాఖాధి కారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి అర్హులైన వారి అర్జీలను నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. . పరిష్కారానికి వీలుగాని అర్జీలను అందుకు గల కారణాలను స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయా లన్నారు అందిన అర్జీలలో కొన్ని.. నూజివీడు మండలం హనుమంతనిగూడెం గ్రామానికి చెందిన మంతెన వీరాస్వామి తనకు రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందించాల్సిందిగా కోరగా, దరఖాస్తు పరిశీ లించి పరిష్కరించాలని వ్యవసాయశాఖ అధికా రిని కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు కు చెందిన గోళ్ల వాసు తన దరఖాస్తులో నూజివీడు సుంకొల్లు బైపాస్ రోడ్డు నిమిత్తం తన భూమిని సేకరించారని పరిహారం ఇంకా అందించలేదని కోరారు. దరఖాస్తులకు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని రహదారుల భవనాలు శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు మండలం వెంకటాయపాలెం చెందిన అనమాల గోవిందరావు తనకు తండ్రి ఆస్తిలో తన వాటాగా వచ్చిన భూమిలో మామిడి చెట్లు వేసుకు న్నానని సదరు పంటకు నీరు అందకుండా తన సోదరులు అడ్డుకుం టున్నారని తన సమస్యను పరిష్క రించాల్సిందిగా కోరారు. విచారణ చేసి తకు చర్యలు తీసుకోవాల్సిందిగా తాసిల్దార్ను కలెక్టర్ ఆదేశించారు. ముసునూరు మండలం కాట్రేనిపాడు చెందిన రాపార్ల బాలకృష్ణ తన దరఖాస్తులో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు లో తమ గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు పరిహారం అందించన కారణంగా కాలువ తవ్వకం పనులకు అంగీకరించడం లేదని, వారికి పరిహారం అందించి సాగునీటి సమస్య లేకుండా చేయాలని కోరగా దరఖాస్తుల పరిశీలించి వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవాల్సింది ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముక్కోళ్ళపాడు కు చెందిన జగ్గవరపు వెంకటరెడ్డి తన భూమిని ఫ్రీ హోల్డ్ భూమిగా గుర్తించి అడంగల్ లో నమోదు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం అందించాలని కోరగా, సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవలసిందిగా తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు మండలం హనుమంతుని గూడెంకి చెందిన కూరపాటి జమలయ్య తమ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, డిపిఓ కె. అనురాధ, డిసిఓ ఏ. శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ ఈడీ పుష్పలత, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, పౌరసరఫరాల సంస్థ జిల్లాల మేనేజర్ శ్రీలక్ష్మి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్సీ త్రినాథ్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## రాములవారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి : అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**ఆంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్- వెంకటేశ్వరరావు**

ప్రజా భూమి, జీలుగుమిల్లి



రాములవారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆ స్వామి వారి దంపతులను వేడుకున్నట్లు ఆంజనేయ ఽస్వామి టెంపుల్ చైర్మన్ బిక్కిన వెంకటేశ్వరరావు అన్నారు. జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో గల పాములు వారి గూడెంలో మూడు గుళ్ళ సెంటర్లో గల రాములు వారి గుడి ప్రాంగణంలోరాముల వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా బిక్కిన వెంకటేశ్వరరావు, నాగమణి దంపతులు నిర్వహించారు. స్వామివార్లకు ఉదయం నుండి పూజలు నిర్వహింపజేసి, రాముల వారి నక్షత్రం ప్రకారం కళ్యాణ ఘట్టాన్ని నిర్వహింప చేశారు. ఈ కళ్యాణ ఘట్టాన్ని తిలకించి స్వామివారికి తలంబ్రాలు సమర్పించిన వారిలో టిడిపి ఏలూరు పార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు ఉండవెల్లి సోమ సుందరం పద్మ, పిన్నమనేని నాగేశ్వరరావు సత్యవేణి, ఎంద్రప్రగడ పెద్ద వీర్రాజు అత్యాయమ్మ ,పెన్నమినేని శ్రీనివాసరావు లీలా, వేగి వెంకటేశ్వరరావు లలిత, కలగరి కృష్ణ భానుమతి, ఎండ ప్రగడ కృష్ణారావు రాజ్యం, ఎంద్రప్రగడ శ్రీనివాసరావు పద్మ,వల్లభనేని సత్యనారాయణ కమల, ఎంద్రప్రగడ రామచంద్రరావు అనంత, పిన్నమనేని రమేష్ ధనలక్ష్మి, కొఠారి వీరరాఘవులు అనంత, ఎంద్రప్రగడ నారాయణరావు మోహిని, బికినీ సత్యనారాయణ (అన్నవరం) ఉమా, దంపతులతోపాటు బిక్కిన వీర సత్యనారాయణ, కొఠారి ప్రసాదరావు, కలగర శ్రీహరి, గూడవల్లి వెంకటరావు వెంకటరత్నం , సత్యనారాయణ, పిన్నమనేని వెంకటేశ్వర రావు లేట్ రాణి, ఉండవెల్లి సత్యనారాయణ లేట్ ఉండవెల్లి లక్ష్మమ్మ,సింహాద్రి శ్రీనివాస రావు, గూడవల్లి వెంకటలక్ష్మి, బిక్కిన అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఊరూరా సీతారాముల కళ్యాణం మహోత్సవాలు



ప్రజాభూమి, వేలేరుపాడు



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేరుపాడు మండలంలోని పలు గ్రామాలలో సీతారాముల కల్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఉత్సవమూర్తులకు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ కార్యక్రమాలలో భక్తజనులు విరివిగా పాల్గొని, మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం ఆయా ఆలయ కమిటీలు ఏర్పాటుచేసిన పానకాలు ,ప్రసాదాలు, అన్న ప్రసాదాలను స్వీకరించి పునీతులయ్యారు. ఆయా కార్యక్రమాలను వేద పండితులు, అర్చకులు శాస్త్ర యుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ విధంగా శివకాశి పురం ,ఎర్రబోరు ,రుద్రంకోట, మేడేపల్లి, జగన్నాధపురం తదితర గ్రామాలలో చదువు పందిళ్లు వేసి నవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ యొక్క కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలకు భక్తజనులు విరివిగా పాల్గొనడం విశేషం.

ప్రజాభూమి
కాకినాడ

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిడ్స్ స్టాక్ పాయింట్ కండిషన్ పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్ బి భారతి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్ధి మిత్ర కిట్స్ స్టాక్ పాయింట్ కండిషన్ పరిశీలించుటకు సమగ్ర శిక్ష స్టేట్ అబ్జర్వర్ బి. భారతి సమగ్ర శిక్షకాకినాడ జిల్లా అబ్జర్వర్ చామంతి నాగేశ్వర రావు జిల్లా ప్రజా పరిషత్ బాలికల హై స్కూల్ ఏలేశ్వరంను సందర్శించారు. అనంతరం మండల స్టాక్ పాయింట్ వద్ద మండల టీమ్ వారికి మీటింగ్ ఏర్పాటు చేసి 2025-26 విద్య సంవత్సరానికి మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాల బాలికలకు ఉచిత యూనిఫారం, నోట్ బుక్, టెక్స్ట్ బుక్స్, షూస్ , బెల్టు లు, బ్యాగ్ లు విద్య సంవత్సరం స్కూల్ తెరిచేనాటికి విద్యార్థులకు అందజేస్తామని తెలియజేశారు. త్వరలో మండల పాయింట్ కి కిట్స్ పంపించందం జరుతుందని, వాటిని స్కూల్ కి పంపించుటకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలియజేశారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ 2 కే వరలక్ష్మి ,ఎం ఈ ఓ 1 బి అబ్బాయి ప్రధానోపాధ్యాయులు గణపతి రావు సి ఆర్ పి లు, పి టీ ఐ లు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు వచ్చే విద్యా సంవత్సరానికి ఎన్రోల్మెంట్ డ్రైవ్...

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం, తిరుమాలి గ్రామం, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు వచ్చే విద్యా సంవత్సరం కోసం ఎన్రోల్మెంట్ డ్రైవ్ పాఠశాల ఉపాధ్యాయులచే నిర్వహించడం జరిగింది. పాఠశాలలో వినూత్నమైన పద్ధతిలో విద్యార్థినీ విద్యార్థులను చేర్చుకొనుట కోసం టి.శ్రీనివాసరావు మాస్టారు తయారుచేసిన వెల్కమ్ ఫ్రేమ్ చాలా ఆకర్షణీయంగా విద్యార్థులను ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో సోమవారం నాటికి సుమారు 41 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చుకొనుట జరిగింది. పాఠశాల హెచ్ఎం పి బాబురావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నిండిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చవలసిందిగా గ్రామ పెద్దలను ప్రజలను తల్లిదండ్రులను కోరుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ ప్రసాద్ బాబు, తూము రౌతు శ్రీనివాసరావు, ఏ సత్య గౌరీ, టి రాజ్యలక్ష్మి,ఆర్ రాజ్యలక్ష్మి, జి రాజ్య కళ, తల్లిదండ్రులు మరియు అంగన్వాడీ టీచర్స్ ఆదిలక్ష్మి, రామలక్ష్మి గారు పాల్గొనుట జరిగింది.

## పిఠాపురం నియోజకవర్గానికి చెందిన యువకుడు దర్శకత్వంలో "శివాజ్ఞ"

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



శివ పరమాత్మ క్రియేషన్స్ బ్యానర్ లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో భారీగా విడుదలైన ఆధ్యాత్మిక చలన చిత్రం "శివాజ్ఞ". ఈ చిత్రం భక్తి, జ్ఞాన, వైరాగ్యాలతో రూపొందించారు. శివ పరమాత్మ జ్ఞానాన్ని, రాజయోగ విధానాన్ని అందరికీ తెలియజేయాలనే సదుద్దేశంతో ఈ చిత్రాన్ని ప్రజల్లోకి తీసుకొచ్చారు. ఈ చిత్రానికి పిఠాపురం నియోజకవర్గం మల్లాం గ్రామానికి చెందిన వి.ఎస్.వి.వి.మణికంఠ దర్శకత్వం వహించారు. స్వతహగానే ఆధ్యాత్మిక ఆలోచనలు కలిగిన మణికంఠ ఈ చిత్రాన్ని భక్తిరస దృశ్యకావ్యంగా తెరకెక్కించారు. ఈ చిత్రం విడుదలైన మొదటి ఆట నుంచే ప్రేక్షకులకు హృదయాలలో జ్ఞానం నింపుతూ మంచి విజయంతో దూసుకుపోతుంది. మంచి ఆధ్యాత్మిక చిత్రం దర్శకత్వం వహించిన వి.ఎస్.వి.వి.మణికంఠకు పిఠాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు అభినందనలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం పట్టణంలో శ్రీదేవి-శ్రీభూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఛైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న ఆధ్వర్యంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మోకా వెంకట సుబ్బారావు, దున్నాల వేణు, గన్నవరపు సూర్య భాస్కర రావు, దున్నాల దుర్గ, గోకరకొండ లక్ష్మణరావు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఓ యర్రా వెంకటేశ్వరరావు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. పట్టణ ప్రముఖులు యిండుగులు శ్రీనివాస్ తో పాటు ఆయన సోదరులు కళ్యాణ క్రతువును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, పత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు శ్రీ మెట్ల రమణబాబు పాల్గొన్నారు ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను, దెందుకూరి సత్తిబాబు రాజు, తిక్కిరెడ్డి నేతాజీ, నల్లా సుబ్బారావు(చిన్నా) దేశంశెట్టి లక్ష్మీనారాయణ, బోనం సత్తిబాబు,ర్యాలీ వెంకట్రావు, పుప్పాల సత్తిబాబు, పడాల శ్రీదేవితో భక్తులు పాల్గొన్నారు

## నన్నయలో అహల్యా బాయి హెూల్కర్ జయంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మరాఠాలు పరిపాలించిన మాల్వా సామ్రాజ్యపు హెూల్కరు వంశరాణి లోకమాత అహల్యా బాయి హెూల్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ ఉమెన్స్ సెల్ మరియు ఆంధ్రశక్తి అండ్ మహిళా సమన్వయ గోదావరి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ హాజరై అహల్యా బాయి హెూల్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మాల్వా ప్రాంతపు గొప్ప నాయకురాలు, నిర్వాహకురాలు, ధైర్యవంతురాలైన మహారాణి నేటి యువతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ధైర్యం మరియు వివేకం ఆదర్శప్రాయమని తెలిపారు. అటువంటి మహనీయుల జీవిత కథలను తెలుసుకోవలసిన విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. లోకమాత జీవిత చరిత్రను బయటకు తీసుకురావడానికి చేసిన ప్రయత్నాన్ని ఆమె అభినందించారు. తన మామ మల్హార్ రావు హెూల్కర్ ప్రోత్సహంతో ఆమె ఎన్నో విజయాలను సాధించారని, నేటి కాలంలో స్త్రీలకు అండగా నిలిచి వారిని ప్రోత్సహించే వారికి పురుషులు, పెద్దవారు ఉండాలన్నారు. బొమ్మూరులోని వివేకానంద హెల్త్ సెంటర్ డైరెక్టర్, ఆర్.ఎస్.ఎస్. స్టేట్ ఈసీ మెంబర్ వోలేటి సత్యనారాయణ ఆమె జీవిత చరిత్రలోని ప్రధాన అంశాలను తెలియజేసి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య పి. ఉమా మహేశ్వరి దేవి, ఆంధ్రశక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి వానపల్లి, ఐ.పద్మావతి, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ జ్యోతిర్మయ్, డా. విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల ప్రగతి కోసమే పల్లె పండుగ కార్యక్రమం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### 2.3 కోట్లతో నిర్మించిన రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట

మండలంలోని జగపతినగరం గ్రామపంచాయతీ పరిధిలోని జగపతినగరం, కిర్లంపూడి, చిల్లంగి గ్రామాల్లో రెండు కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సోమవారం ప్రారంభించారు. రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన జ్యోతుల నెహ్రూకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే రోడ్లు నిర్మాణం కీలకమని, ప్రణాళిక బద్ధంగా మండలంలో అభివృద్ధిని చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని రోడ్లను, డ్రైన్లను నిర్మించుకొని జగపతినగరం పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వం



వచ్చిన పది మాసాలలోనే దాదాపు 70 కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాన్ని నియోజకవర్గంలో చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వంలో కనీసం 7 కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. మరోవైపు సంక్షేమంలో భాగంగా పెన్షన్లను పెంచి ఇవ్వడం జరుగుతుందని, ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని, వచ్చే ఏడాది పాఠశాల తరగతులు ప్రారంభం కాగానే ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పేరిట ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మంది తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం ద్వారా పథకాన్ని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా చిన్న బాబు, కిర్లంపూడిమండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్, ఎండిఓ హరికృష్ణ, పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్, జేఈ నారాయణమూర్తి, కూటమి నాయకులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## కృష్ణార్జున ఫౌండేషన్ వృద్ధులకు వస్త్ర దానం, అన్నదానం

ప్రజాభూమి,వి.ఆర్.పురం.

కూనవరం మండలం, భీమవరం గ్రామంలో " శ్రీ స్వామి వివేకానంద స్కూల్' నందు "కృష్ణార్జున ఫౌండేషన్ '12వ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధులకు వస్త్ర దానం, అన్నదానం కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన "విఆర్ పురం' సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్', నోముల రామారావు, శ్రీమంతుల వెంకటరమణ మొదలైన వారి చేతులమీదుగా వస్త్రదానం, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఈ సంస్థ గురించి నేను 'చాలా సార్లు న్యూస్ పేపర్లలో "కృష్ణార్జునఫౌండేషన్' సేవా కార్యక్రమాల క్లిప్పింగ్స్ ద్వారా తెలుసుకున్నాను. దేశం గర్వించదగ్గ మహెూన్నతమైన వ్యక్తి "స్వామి వివేకానంద'.అతన్ని స్ఫూర్తిగా తీసుకొని, అటువంటి వ్యక్తి పేరుమీద "స్కూల్ 'స్థాపించి పిల్లలకి విలువలతో కూడుకున్న విద్యను అందించడం,



అలాగే కృష్ణార్జున ఫౌండేషన్ ద్వారా వృద్ధులకి, ఆపదలో ఉన్న వారికి 'ఆర్థికసాయం 'చేయడం అభినందనీయమని కొనియాడారు. నోముల రామారావు మాట్లాడుతూ కాకునూరు కృష్ణార్జునరావ్"కృష్ణార్జున ఫౌండేషన్' సంస్థను స్థాపించి కూనవరం మండలంలో గత 12 సంవత్సరాల నుంచి తను సంపాదించిన దాంట్లో "సగం' వృద్ధులకు అనాధలకు 'ఆపదలో ఉన్న వారికి 'ఆర్థిక సహాయం చేసుకుంటూ రావడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. శ్రీమంతుల వెంకటరమణ మాట్లాడుతూ.. ఈమండలంలో నా పేరు తెలియని వారు ఉన్నారు కానీ "కృష్ణార్జున ఫౌండేషన్' తెలియని వారు లేరని చాలా ఎమోషనల్ గా ఫీల్ అవుతూ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టిన "కాకునూరు కృష్ణార్జున రావు' ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. తదుపరి అతిధుల%శ్రీ%దరూ "కాకునూరు కృష్ణార్జున రావును' అతని సతీమణి దుర్గ భవానిలను సన్మానించారు. ఈకార్యక్రమంలో నోముల శ్రీనివాస రావు, బాగుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్ రమణను విధుల్లోకి తీసుకుని గ్యారేజీ సమస్యలనుమహిళా ఉద్యోగుల సమస్యలను సైతం పరిష్కరించాలి

### ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం ఆర్ టీ సి డిపో చెందిన డ్రైవర్ ఎస్ వి రమణ పై విధించిన అక్రమ సస్పెన్షన్ కు నిరసనగా ఆర్టీసీ డిపో లోని కార్మిక సంఘాలు అన్నీ కలిసి చేస్తున్న నిరసన సోమవారం 46 కి రోజుకు చేరింది. ఈ సందర్భంగా గేట్ వద్ద భోజన విరామం సమయం లో ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం రామకృష్ణ మాట్లాడుతూ అక్రమ సస్పెండ్ కి గురైన ఏలేశ్వరం డిపో కి సంబంధించిన డ్రైవర్ ఎస్ వి రమణ ను ఏలేశ్వరం డిపో లోనే విధుల్లోకి తీసుకోవాలని, గ్యారేజీ కార్మికుల సమస్యలను, మహిళా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో,గత 46 రోజులుగా కార్మికులంతా ఎర్ర



బ్యాడ్జిలు తగిలించుకొని, విధులకు హాజరవుతూ, ఆర్టీసీ డిపో లోని అన్ని ఉద్యోగ సంఘాలలోని కార్మికులంతా కలిసి, నిరసన మరియు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారనీ. ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిరవధికంగా 35 రోజులుగా కొనసాగుతున్నాయని, 1/2019 సర్క్యులర్ ఖచ్చితంగా అమలు చేసే వరకు ఉద్యమం ఆగదని, డ్రైవర్ ఎస్ వి రమణ ను సస్పెండ్ చేయడం సర్క్యులర్ కి విరుద్ధమని, రమణను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, లేనిచో సమస్య మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో ఆర్టీసీ లోని అన్ని సంఘాల కార్మికులంతా ఏకమై ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ, విధులకు హాజరై ఆందోళన చేస్తున్నామని, ఆర్టీసీ యాజమాన్యం లో స్పందన లేకపోవడం తో, జోన్ లోనీ అన్ని డిపోల లోని, అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి, నిరసనలు తెలియజేస్తున్నారు అని అన్నారు. జి ఏ రాజు అనే బీ ఎల్ వీ రమణ అనే డ్రైవర్ లు 36 వ రోజు రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో, ఎన్ ఎం యు ఏ కార్యదర్శి కే త్రిమూర్తులు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యు బి ఎం కుమార్, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్ పి రావు అధిక సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## గెద్దనాపల్లిలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### 20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం లో పల్లె పండుగ కార్యక్రమం పండగ వాతావరణం లో కొనసాగుతుంది. సోమవారం కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొనానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ విచ్చేయడంతో ముందుగా గెద్దనాపల్లి మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం తీసుకుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, చదరం చంటిబాబు, తూము కుమార్, కాళ్ల వెంకటేష్, బీశెట్టి సూరిబాబు, గుడల చిట్టిబాబు, అధిక సంఖ్యలోకూటమి నాయకులు పాల్గొన్నారు.



## వేలంకలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### 20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం లో పల్లె పండుగ కార్యక్రమం పండగ వాతావరణం లో కొనసాగుతుంది. సోమవారం కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొనానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ విచ్చేయడంతో ముందుగా కిర్లంపూడి మండలం తెలుగు యువత అధ్యక్షులు గండే కాశి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం తీసుకుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, చదరం చంటిబాబు, తూము కుమార్, కాళ్ల వెంకటేష్, గండే చెల్లారావు, ఇంటి చేల్లారావు, బేతాళ వీరబాబు, బేతాళ బాబ్జి, సర్పంచ్ రాయుడు స్వామి, ఉప్పు రామకృష్ణ, జి రమణ, ఇంటి తమ్మాజీ అధిక సంఖ్యలో వేలంక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

### ఈ వారం అన్నా క్యాంటీన్ కు ఆర్థిక సహాయం అందించిన దాత మహా టీవీ రిపోర్టర్ కొత్త సతీష్

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన మహా టీవీ జగ్గంపేట నియోజకవర్గం రిపోర్టర్ కొత్త సతీష్ జన్మదినం సందర్భంగా కొత్త సతీష్ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు సీనియర్ రిపోర్టర్ కొత్త సతీష్ జన్మదినం పురస్కరించుకుని వారి ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి, కోడూరి రమేష్, గారపాటి మధు, కృష్ణమోహన్, పుర్రె వీరబాబు పలువురు రిపోర్టర్లు పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## ఒఎన్జిసి డ్రిల్లింగ్ ఆప్రేషన్స్ కారణంగా పాడవుతున్న వ్యవసాయం. కలెక్టర్ కు వినతి పత్రం

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చమురు మరియు గ్యాస్ సంస్థల డ్రిల్లింగ్ ఆపరే షన్స్ కారణంగా పర్యా వరణం పాడయి పోయి వ్యవసాయం నాశనం అవుతుందని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యా లయంలో సోమవారం ఆయన వినతి పత్రం సమర్పించారు. గత 30 సంవత్స రాలుగా పర్యావరణ రక్షణ కోసం పోరాటం చేస్తున్నామన్నారు కోనసీమలో గ్యాస్ అన్వేషణ 1980 నుంచి ప్రారంభమైందని 2001 ఆఫ్ సోర్స్ డి6 లో 7645 చదరపు కిలోమీటర్లు గోదావరి మరియు కృష్ణ డెల్టాలో మొత్తం పర్యావరణం కాలుష్యం అయిందని దీన్ని నిరోధించాలని ఎమ్మెల్సీ కోరారు. చమురు ఉత్పత్తి వల్ల డొమెస్టిక్ వాల్యూస్ ద్వారా లూథ్ తక్కువ ఉన్న డెల్టాల్లో భూగర్భ జలాలు ఉప్పునీరుగా మారి మంచినీరు కలుషితం అవుతుందన్నారు. దీని వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు..పర్యావరణం కాపాడటం కోసం మొక్కలను పెంచి వాటి రక్షణకు గ్రిల్ ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఆయనతో పాటురమేష్, రామకృష్ణ, కె బాబి గాబ్రియల్ పాల్గొన్నారు.

## అయినవిల్లి జనసేన లో భగ్గుమన్న విభేదాలు. దాడిలో ఒకరి తలకు గాయం.

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం లోని అయినవిల్లి మండలంలో జనసేన పార్టీ లో తలెత్తిన విభేధాలు దాడులకు దారితీసాయి. దాడుల లో జనసేన నాయకుడు తోలేటి ఉమ తీవ్రంగా గాయపడి అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పోలి శెట్టి రాజేష్ అర్ధరాత్రి ఉమ ఇంటిపైదాడిచేసి తలపై తీవ్రంగా కొట్టారు. ఆదివారం అయినవిల్లిపార్టీ సమావేశంలో వీరిద్దరి మధ్య జరిగిన వాగ్వాదం దాడికి కారణమంటున్నారు. ఈ సంఘటనకు సంబందించి రాజేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకున్నారు. రెండు వర్గా లపై కేసు నమోద చేసారు. గన్నవరం ఎంఎల్ ఏ గిడ్డి సత్యనారాయణ ఆసుపత్రిలో ఉమను అతనిభార్యను సోమవారం పరా మర్శించారు.జనసేన నాయకులు కార్యకర్తలుఆయననుచుట్టిముట్టారు.ఇరువురి మధ్య జరిగిన సంఘటన పై అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లి విచారణ చేపట్టి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు .

## భీమేశ్వర స్వామికి ఆవుపాలతో పశు పతాభిషేకం.

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబా సమేత భీమేశ్వర స్వామి వారి ఆలయంలో పదవ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ అర్చకులు ఉండి వీరభద్ర శర్మ బ్రహ్మత్వంలో మాస శివరాత్రి భక్తులచే 108 లీటర్ల ఆవుపాలతో విశేషంగా ఆరోగ్య పాశు పతాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ విగ్రహ ప్రతిష్టాకారులు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు విజయ దంపతులు,చింతపల్లి సతీష్ – దేవి దంపతులు,వెంకట రత్నం దేవి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులందరూ కూడా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.పూజా కార్యక్రమాలు అనంతరం అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి వీర బద్రారావు, చోడిశెట్టి వీరభద్రరావు, బొల్లం సత్తిరాజు, చెక్కా తాతాజీ,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి:డాక్టర్ చప్పిడి

ప్రజాభూమి, రామచంద్రపురం.



ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఆహారం నియమాలు పాటించాలని వెనకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత మధుమేహ మరియు రక్త పోటు పరీక్షలు నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రపంచ ఆరోగ్య సంస్థ 1950 నుంచి ప్రతి సంవత్సరం ఈ ఆరోగ్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఆహారపు అలవాట్లు వ్యాయామము తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించాలని అలాగే ఎక్కువగా స్థూలకాయం వచ్చే అవకాశాలు మన భారతీయుల్లో ఎక్కువగా ఉంటుంది వచ్చే 20 ఏళ్లలో భారతీయుల్లో సుమారు 40 కోట్ల మంది స్థూలకాయం బారినపడే అవకాశం ఉందని కారణం మనం తినే జంక్ ఫుడ్స్ అయితేనే వ్యాయామ రహితంగా మనం ఉండటం అయితేనే ఇలా అనేక రకాల అజాగ్రత్త వల్ల అనారోగ్యానికి గురవుతాము అందుచేత ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని తద్వారా రక్త పోటు అలాగే గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తాయని తెలిపారు కార్యక్రమంలో కోశాధికారి పద్మావతి, భవాని దుర్గ నాగమణి అనంత్, పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మన సంపద : డాక్టర్ చప్పిడి

ప్రజాభూమి,కాజులూరు.




ఆరోగ్యమే మన సంపద అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆహార నియమాలు పాటిస్తూ మంచి ఆరోగ్యవంతులుగా జీవించాలని అంతకంటే మనం ఎన్ని కోట్లు సంపాదించిన మన ఆరోగ్యం చాలా ముఖ్యమని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మారావు క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు కాకినాడ రూరల్ తూరంగి అయ్యప్ప స్వామి గుడి నుంచి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ 106 గవర్నర్ వెంకీ గోవిందరాజు విశిష్ట అతిథిగా దక్షిణ భారత మల్టిపుల్ కౌన్సిల్ కోశాధికారి వనం శ్రీనివాసరావు గౌరవ అతిథిగా పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా గవర్నర్ గోవిందరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని మన క్లబ్ నుంచి అనేక సేవా కార్యక్రమాలతో పాటు ఉచిత వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తామని ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి మేము కృషి చేస్తామని తెలిపారు శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికి ప్రయత్నించి మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని కోరారు కార్యక్రమంలో అలై పెంకె శివకుమార్ ఎంబివి సత్యనారాయణ విశ్వనాథ మాస్టారు కృష్ణవేణి డి సత్తిబాబు తేజ తెలగని వీరభద్రరావు,కిరణ్ కుమార్ కాకరపల్లి వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## సహజ సేంద్రీయ వ్యవసాయ సాగు పద్దతులతోనే భూసార సంరక్షణ

### జాయింట్ కలెక్టర్ టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



సహజ సేంద్రియ వ్యవసాయ సాగు తోనే భూసార సంరక్షణ, ఉంటుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అన్నారు.సోమ వారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు వ్యవసాయ ఉద్యాన మార్కెటింగ్ రైతు సాధికారత, మున్సి పల్, స్వచ్ఛంద సంస్థలు డ్వాక్రా మెప్మా రిసోర్స్ పర్సన్ లు రైతు బజార్ ఎస్టేట్ అధికారులు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో సేంద్రీయ ఉత్పత్తుల సాగు మార్కెటింగ్ వినియోగంపై ఆమె సమీక్షించారు. పెరుగు తున్న ఆరోగ్య సమస్య లకు పరి ష్కారం సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలను పండించడమే ఏకైక మార్గమన్నారు. భవిష్యత్తు లో పెట్టుబడి రహిత ప్రకృతి సేంద్రియ పద్ధతి లో సాగును అవలంబిం చాలన్నారు ప్రకృతి సేద్య విధానాలు ద్వారా సాగు క్షేత్రాలు చిన్న చిన్న కుటుంబాలలో టెర్రస్ గార్డెన్స్ పెంపకంపై స్వయంగా కంపోస్టును ఇంటిలోని తడి చెత్త తో తయారు చేసుకునే విధంగా ప్రోత్సహిస్తూ టెర్రస్ గార్డెన్ను పెంచడం ద్వారా ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేసే కూరగాయలను పండిం చవచ్చన్నారు. పట్టణ ప్రాం తాలలో తడి చెత్త వ్యర్థాలను కంపో స్టుగా రూపొందిం చుకునేందుకు కృషిచేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు వీటి పెంపకానికి అనువైన సాంకేతికతను మెన్యూర్ తయారీ విధి విదానాల పై తగిన సహకారం అంది స్తారన్నారు తద్వారా పట్టణాలలో వ్యర్థ పదార్థాలు తగ్గటమే కాకుండా ప్రజలకు నాణ్యమైన ప్రకృతి కూర గాయలు లభిస్తా యన్నారు. ప్రకృతి సహజ ఉత్పత్తులైన పంటలను రైతు బజార్లులో విక్రయించాలని సూచించారు. దేవాలయాలను ప్రసాదాలు ఉచిత భోజన ఏర్పాట్లలో పురుగు మందు అవశే షాలు రహిత సహజ ఉత్ప త్తులను తప్పనిసరిగా వినియోగిం చాలని ఆదేశించారు. అయితే సాధారణ ఉత్పత్తుల కనీసం మద్దతు ధరల కంటే వీటిని 10 శాతం అదనంగా ధర చెల్లించి కొనుగోలు చేయా లన్నారు ప్రజలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలన్నింటికీ సహజ వ్యవసాయ మే దివ్యౌషధం అన్నారు. పోష కాలతో కూడిన ఈ ఉత్ప త్తులలో ఆరోగ్య ప్రయోజ నాలు మెండుగా ఉండ డంతోపాటు ఆరోగ్యం పర్యావరణం వంటి బహుళ ప్రయోజనాలు ఒనగూరడం తో పాటుగా క్యాన్సర్ ప్రమా దాన్ని తగ్గిస్తాయన్నారు. ప్రభు త్వ శాఖలైన ఉద్యాన ఆత్మ, వ్యవసాయ రైతు సాధికార సంస్థ ఈ ఉత్పత్తులను విరి విగా ప్రోత్సహించి మానవ శ్రేయస్సుకు దోహదపడాలన్నారు మున్సిపల్ అధికారు లు టెర్రస్ గార్డెన్స్ యొక్క ప్రాముఖ్యత పై విస్తృతంగా అవగాహన పెంపొందిం చాలన్నారు ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు మార్కెటింగ్ అధికారిని కే విశాలాక్షి దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి సత్యనారా యణ, రైతు సాధికార సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ కృషివల సంస్థ ప్రతినిధి అద్దాల గోపాల కృష్ణ, మున్సిపల్ కమిషనర్ కే వి విఆర్‌రాజు రిసోర్స్ పర్సన్ పూర్ణిమ, భారతమ్మ పాల్గొన్నారు.

## ఆధునిక విజ్ఞానంతో కూడిన బోధన శ్రీవివేకానంద ప్రత్యేకత! కరస్పాండెంట్ సరోజిని

**ఘనంగా శ్రీవివేకానంద స్కూలు ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు.**

**చూపరులను ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యాలు.**

ప్రజాభూమి రామచంద్రపురం.




విలువలతో కూడిన విద్యతోపాటు నేటి ఆధునిక విజ్ఞానాన్ని అందించాలన్న సంకల్పంతో తమ విద్యాసంస్థలు పనిచేస్తు న్నాయని శ్రీ వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ బి ఎ ఎస్ సరోజినీ పేర్కొన్నారు. ఈ మేరకు రామచంద్రపురం పట్టణంలో శ్రీ వివేకానంద స్కూల్ ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు విజయ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పలువురు నేతలు , అదికారులు, హాజర య్యారు.ఈసందర్భంగా కరస్పాండెంట్ సరోజిని మాట్లా డుతూ పట్టణంలో 2023 వ సంవత్సరంలో ప్రారంభించిన శ్రీ వివేకానంద స్కూల్ ఐదవ బ్రాంచ్ ని విజయవంతంగా నడుపుతూ విద్యార్థులకు అవసరమైన విద్యా భోధన కొనసాగిస్తున్నామరు . అన్నివిధాలా సహకరి స్తున్న పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు, శ్రేయోభిలాషులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేమన్నారు. ఈ ఏడాది 2025 వ విద్యాసంవత్సరం నుండి పసలపూడి శ్రీ సిటీ సమీపంలో ఆరవ నూతన బ్రాంచ్ ని ప్రభుత్వ అనుమతితో ప్రారంభించ నున్నట్లు పేర్కొన్నారు . విద్యార్థులకు ఏసీ క్యాంపస్, బస్సు సౌకర్యం తోపాటు హాస్టల్ వసతి సొంత భవనంలో కల్పిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తు న్నామని పేర్కొన్నారు. వీటితో పాటు ప్లే స్కూల్ నుండి పదవతరగతి వరకు విద్యార్థులకు అత్యుత్తమ విద్యా బోధన అంది స్తామని వినయ పూర్వకంగా తెలియజేశారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.హెచ్. శైలుష, అకడమిక్ డీన్– సి. హెచ్. వికాశా, చైర్మన్ సి. హెచ్. వెంకటేశ్వరరావులు తమకున్న కాకినిడలో ఇంద్రపాలెం మధురానగర్ , సామర్లకోట, రాయవరం, రామచంద్రపురం, పసలపూడి శ్రీ వివేకానంద బ్రాంచ్ లను విజయవంతంగా నడుపుతు న్నారని అన్నారు. ఇంటరాక్టివ్ లెర్నింగ్ విధానాలతో ఆధు నిక ప్రపంచంతో పోటీపడే విధంగా తాము అనుసరిస్తున్న విధానాలు చక్కగా ఉపయోగపడతాయని, కేంద్ర ప్రభుత్వం చే ప్రవేశపెట్టిన ఎన్సీ ఈఆర్టీ,ఒలింపియాడ్ ,నీట్ కోర్స్ లను 3 వ తరగతి నుండి 9వ తరగతి వరకు అమలుచేస్తు న్నామని సరోజిని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్ర శేఖర్ మాట్లాడుతూ నిబద్ధత గల ప్రణాళికలతో స్కూలు కొనసాగించడంతోపాటు అన్ని సౌకర్యాలతో విద్యార్థులకు సొంత భవనంలో విద్యా బోధన చేయడం గర్వకారణంగా ఉందన్నారు. మరో అతిథి మున్సిపల్ చైర్ పర్సన్ గారంశెట్టి శ్రీదేవి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సకల సౌకర్యాలతో పాటు ఆధునిక విజ్ఞానంతో గలిగిన విద్యను అభ్యసించిన శ్రీ వివేకానంద స్కూల్ ప్రత్యేకతను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థిని విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ,నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి, అదేవిధంగా ఇక్కడ చిన్నారులు వేధికపై చేసిన విన్యాసాలు సైతం ఆహుతులను చప్పట్లు కొట్టిం చాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలపై ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారితోపాటు విద్యార్థిని విద్యా ర్థుల తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యాన్ని అభినందిం చారు.






## ప్రతీ పౌరునికి సమానత్వం కల్పించడమే బిజెపి ప్రధాన లక్ష్యం!

**మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల.**

**మోదీ సంక్షేమ ఫలాలు పల్లె పల్లెలకు చేరాలి.**

**బిజెపి సీనియర్ నేత సలాది.**

ప్రజాభూమి కాజులూరు.



దేశంలో ప్రతి భారతీయునికి సమాన హక్కులు కల్పించి, కుల మత ప్రాంతీయ విభేదాలు లేకుండా అందరికీ సమానత్వం కల్పించడమే భారతీయ జనతా పార్టీ ముఖ్య ఉద్దేశం అని కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పేర్కొన్నారు . ఈ మేరకు ఆదివారం రాష్ట్ర, జిల్లా పార్టీ సూచనల మేరకు పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలో పలుచోట్ల ఆయా పార్టీ శ్రేణులతో జండాఆవిష్కరణ కార్యక్రమం చేశారు. కాజులూరు మండలంలో 70 ,బూత్ స్థాయి,గ్రామ స్థాయిలో ప్రతీ కార్యకర్త ఇంటిపై బీజేపీ జెండాలు ఎగురవేసే చూచనలు చేసి,అనంతరం 8 గంటలకు బీజేపీ జెండా దిమ్మల వద్ద జెండాలు ఎగురవేసే కార్యక్రమం నిర్వహించారు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలు ఉదయం 9 గంటలనుండి కాజులూరు మండలం తణుకువాడ గ్రామంలో ప్రారంభమైంది. అత్యంత ప్రజాదరణతో గ్రామస్తులు సహకారంతో అనేకమంది కార్యకర్తలతో మంజేరు, కాజులూరు, కుయ్యేరు, జగన్నాధగిరి, అంద్రంగి, చేదువాడ, ఉప్పుమిల్లి, ,,గ్రామాల్లో దిగ్విజయంగా వైభవంగా బిజెపి జెండాలు ఆయా పార్టీ. శ్రేణులతో ఎగురవేసారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శివాజీ మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలందరికీ శ్రీరామనవమి శు భాకాంక్షలు తెలియజేశారు, మాననీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలియచెప్పిన సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్,, అందరి అభివృద్ధి కోసం అందరితో కలిసి, అందరి నమ్మకాన్ని చూరగొంటూ ప్రజలకు విశేష సేవలందిస్తున్న భారతీయ జనతా పార్టీలో మండల అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకుని ఈకార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, బిజెపి సీనియర్ నేత సలాది వీరబాబు మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని వాటిని ప్రతి పల్లెకు చేరవేయవలసిన బాధ్యత మనపై ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కాజులూరు మండల అధ్యక్షులుగా శివాజీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మండలంలో బిజెపిని మరింతగా బలపరుస్తూ ఒక రేంజిలో ఆయన పార్టీ ప్రేమిస్తున్నారని శివాజీ చేస్తున్న కృషిని సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు తలాటం అమ్మాజీ, నియోజకవర్గ కన్వీనర్ దూడల శంకర్ నారాయణ, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రొక్కాల సత్తిబాబు, నియోజకవర్గ స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ దేవు పట్టాభి, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, మండల ఓబీసీ మోర్చా ఇన్చార్జి జక్కా శ్రీనివాసరావు, మండల ఎస్సీ మోర్చా ఇంచార్జ్ పినిపే సతీష్ చంద్ర, మండల యువ మోర్చా ఇన్చార్జ్ చోడిశెట్టి మృత్యుంజయ, 121వ పోలింగ్ బూత్ అధ్యక్షులు పుణ్యమంతుల నరేంద్ర, 120వ పోలింగ్ బూత్ అధ్యక్షులు పుణ్యవంతుల లోవ బాబు, గుండారపు శ్రీను,సలాది వీరబాబు, సింగన రాజు, మునిషి ఏడుకొం డలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పెద్దలు పాల్గొన్నారు.



## బార్‌అసోసియేషన్ అధ్యక్షులుగా గోపాలరావు122 ఓట్లు మెజారిటీతో గెలుపు

### పలువురు అభినందనలు ఘన సత్కారం

ప్రజాభూమి రామచంద్రపురం.



రామచంద్రసపురం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఉండవల్లి గోపాలరావు గెలుపొందారు. ఈ మేరకు సోమవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నికలకు సిఇవోగా టి ఎస్ ఎస్ చలపతి వ్యవహరించారు.ఒక సంవత్సరం పదవీకాల పరిమితిలో జరుగనున్న ఎన్నికల్లో ఆరు పదవులకు ద్విముఖపోటికి అభ్యర్థులు తలపడగా.
వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షపదవికి అడ్వకేట్లు మామిడిపల్లి వెంకట సుబ్బారావు,
ఉండవిల్లి గోపాలరావు పోటిపడ్డారు. మొత్తం 164 ఓట్లుగాను 155 ఓట్లు పోల్వగా మూడు ఓట్లు చెల్లనిగా పరిగణించారు. వెంకట సుబ్బారావుకి కేవలం 15 ఓట్లు రాగా గోపాలరావుక 137ఓట్లపడగా 122 మెజార్టీతో గెలుపొందారు అలాగేఉపాధ్యక్షులుగా గోవర్ధనం మల్లేశ్వర రావు55,జనరల్ సెక్రటరీగాబొడ్డు వరాహ నరసింహ మూర్తి,6జాయింట్ సెక్రటరీగా ఎన్.వి.వి .శేషు కుమార్,పివిఎస్ జానకి




లుపోటిపడగా వీరు ఇరువురికి చెరో 77 ఓట్లు రావడంతో ఇద్దరికి జాయింట్ సెక్రెటరీ పదవులు దక్కాయి.కోశాధికారిగా చింతపల్లి శ్రీనివాసరావు 69, ,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా సాదేనారాయణ రావు11 మెజారిటీ తో గెలిపోందారు.ఇదిఇలా ఉండగా లేడి రిప్రజెంటేటివ్ గాఎల్. పి .కే .కుమారిని ఏకగ్రీవంగా ప్రకటించడం తెలిసిందే.దీంతో నూతనంగా ఏర్పడిన బార్ అసోసియేషన్ అధ్యక్ష ,ఉపాధ్యక్షులతో పాటు సభ్యులను పలువురు అభినందించి ఘనంగా సత్కరించారు.

# ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం




ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర బద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ శ్రీ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కంకణబట్టర్ శ్రీ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీలనం నిర్వహించామన్నారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెప్పారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్టు వివరించారు. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు.

# పులివెందుల అర్బన్ సీఐ గా బాధ్యతలు చేపట్టిన చాంద్ బాషా

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల అర్బన్ సీఐగా చాంద్ బాషా సోమవా రం బాధ్యతలు చేపట్టారు. గతంలో అర్బన్ సీఐ గా పని చేస్తున్న నరసింహులు వేంపల్లి సీఐగా బదిలీ కాగా ఆయన స్థానంలో కడప సిసిఎస్ నుండి పులివెందుల పోలీస్ స్టేషన్ కు నియమితులయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. జూదం ,మట్కా తదితర వాటిపై ఉక్కుపాదం మోపుతాం అన్నారు. ప్రజలకు శాంతిభద్రతలు అందించడమే లక్ష్మన్నారు.

# అర్బన్ సీఐ ని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల అర్బన్ సీఐగా చాంద్ బాషా సోమవా రం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన సిఐ చాంద్ భాషాను రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం వల్లి టిడిపి నాయకులు కాంబల్లె గంగాధర్ రెడ్డి, షేక్. సమ్మద్, కాశీం వల్లి లు మర్యాదపూర్వకంగా కలిసి దుశాల్వా తో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ చాంద్ బాషా మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రజల సహకారం ,ప్రజా ప్రతినిధు ల సహకారంతో ఎటువంటి అవాంఛనీయ కార్య క్రమాలు తలెత్తకుండా ప్రజలకు ఏ సమస్య వచ్చి నా అందుబాటులో ఉండి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

# బ్రహ్మంగారి మఠం లో శ్రీ రామ నవమి వేడుకలు




ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠం లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాందిమల్లాయ పల్లె లోని పాతూరు, కొత్తూరు,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం దగ్గర ఉన్న రామాలయాల్లో భక్తులకు రామాలయం కమిటీ ఆధ్వర్యంలో వడపప్పు, పానకం అందచేశారు. పాతూరు రామాలయం దగ్గర శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని ప్రజలు మరియు మహిళలు తన్మయత్వంతో తిలకించారు. పాతూరు, కొత్తూరు రామాలయాల దగ్గర అన్నదానం, మరియు అల్పాహారం ఏర్పాటు చేశారు .కొత్తూరు రామాలయం దగ్గర చిన్నారుల కోలాటాల నడుమ బాణ సంచాలతో, మేళ తాళాలతో మంగవాయిద్యాలతో రాత్రి శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను పుర వీధుల్లో ఘనం గా ఉత్సవం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు, ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమాల్లో భక్తులు, ఆయా గ్రామ ప్రజలు, నాయకులు, మహి ళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటి పన్ను చెల్లింపులో 5 శాతం రాయితీ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్ను లు,ఖాళీ జాగా పన్నుల చెల్లింపు పై ప్రభుత్వం 5రాయితీ అవకాశం కల్పించింది అని మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు. భవన యజమా నులు 2025 -26 సంవత్సరమునకు గాను చెల్లిం చవలసిన ఇంటి పన్నులు ఖాళీ జాగా పన్నులు ఏక మొత్తములో ఈ నెల 30 లోపు చెల్లిస్తే ఐదు శాతం రాయితీ కల్పించడం జరుగుతుందన్నారు. కావున పట్టణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని పన్నులు చెల్లించు వారు పురపాలక సంఘ కార్యా లయ కౌంటర్ లో గాని వార్డు సచివాలయము,ఆన్లైన్, పురమిత్ర ఆప్ సకాలములో పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరిం చవలసినదిగా ఆయన కోరారు.

# పండ్ల దుకాణంలోకి దూసుకెళ్లిన ఆటో... తప్పిన ప్రమాదం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాల యం సమీపంలో ఉన్న ఓ పండ్ల దుకాణంలోకి ఆటో దూసుకెళ్లింది. ఈ సంఘటనలో పండ్లు విక్రయించే మహిళ ప్రమాదం నుంచి బయటపడింది. బాధితు రాలి కథనం మేరకు ఆటో డ్రైవర్ మద్యం సేవించి మొబైల్ ఫోన్ మాట్లాడుతూ ఆటో ను అతి వేగంగా నడుపుకుంటూ వచ్చి దుకాణంలోకి దూసుకెళ్లాడు. దీంతో ఆటో పండ్లు ఉన్న గంపలపై పడడంతో అవి నుజ్జు నుజ్జు కావడంతో నష్టం వాటిల్లింది. దుకాణం ఉన్న మహిళ అప్రమత్తమై ప్రమాదం నుంచి బయ టపడింది. ప్రమాదంలో మహిళలకు ఎటువంటి గాయాలు కాలేదు. ఆటో డ్రైవర్ ఆటోను పైకి లేపి అతివేగంగా పరారయ్యాడు. స్థానికులు ఆటో డ్రైవర్ను వెంటాడిన ఫలితం లేకుండా పోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టారు. మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ అతి వేగంగా డ్రైవింగ్ చేసే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# 11న అంగరంగ వైభవంగా.. కోదండరాముడి కళ్యాణోత్సవ ఏర్పాట్లు..!

## టిటిడి, జిల్లా అధికారుల సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి సవిత

## అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం : జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




ప్రజా భూమి ఒంటిమిట్ట:

అత్యంత ప్రాచీన విశిష్టత ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కళ్యానోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు.. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి ఎస్. సవిత లు సంయుక్తంగా పేర్కొన్నారు.

సోమవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో... జిల్లా కలెక్టర్ స. శ్రీధర్ చెరుకురి, ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, టిటిడి విజిలెన్స్ ఎస్పీ విష్ణువర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్ధేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన సీతారాముల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందని, అందుకు సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు.

ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతి ఆలయంలో.. ఆగమ శాస్త్ర ప్రకారం, శాస్త్రోక్తంగా పూజా కైంకర్యాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి ఆలయంలో ప్రతి రోజూ దీప దీప నైవేద్యాలు నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందుకే.. ప్రతి ఆలయంలో దేదీప్యమానంగా పూజలు అందుతున్నాయన్నారు.

12 కెటగిరీలకు చెందిన 121 గ్యాలరీలలోకి వచ్చే దాదాపు 80 వేల మంది భక్తులకు సంతృప్తికరంగా 47,770 ప్యాకెట్ల అన్న ప్రసాదాలు మంచి అంద చేయడం జరిగిందన్నారు. ప్రజా భద్రత కోసం సుమారు 150 కి పైగా సిసి కెమెరాల నిఘా, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

లి మంత్రి సవిత మాట్లాడుతూ... ముఖ్యంగా కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించామన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చర్యలు చేపట్టామన్నారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా, ఒక మధుర స్మృతిగా భక్తులు గుర్తుంచుకునేలా కల్యాణ వేదిక ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. అన్ని ఏర్పాట్లు సంసిద్ధం చేశామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

లి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టిటిడి విజిలెన్స్ ఎస్పీ హర్షవర్ధన్ రాజులు మాట్లాడుతూ.. టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్స వాలను విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కూడా కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేసేందుకు టిటిడి విజిలెన్స్%d% సెక్యూరిటీ అధికారులు సంపూర్ణ సహకారాలు అందించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా.. ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాల వద్ద ప్రత్యేక పోలీసు భద్రతా సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. వాహనల ద్వారా వచ్చే భక్తులకు, బస్సుల ద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టామన్నారు.

టీటీడీ జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ.. టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద శ్రీవారి సేవకులను నియమిస్తామన్నారు. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి తరపున సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు.

లి ఆలయ దర్శనం, కళ్యాణ వేదిక పరిశీలన :

అంతకు మునుపు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సమవుతా, రాష్ట్ర రవాణా శాఖామంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు.. ఒంటిమిట్ట కోదండరామస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థప్రసాదాలు అందజేశారు.

అనంతరం దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను వారు పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా అపరిశీలించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కడప, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చిన్నయ్య, టిటిడి డిప్యూటీ ఈవో నటేష్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డీపీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ రమణయ్య, డిటిసి, ఆర్టీసీ అధికారులు, టిటిడి, ఐ%d%పీఆర్ పిఆర్వోలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దిమాను గురప్ప స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజా భూమి పోరుమామిళ్ల:

శ్రీ మద్దిమాను గురప్పా స్వామీ దేవస్థానం నందు సోమవారం హుండీ లెక్కింపు కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కింపు జరిగిందని ఈవో నరసయ్య పేర్కొన్నారు. హుండీ లెక్కింపులో భాగంగా 5నెలలకు గాను 9లక్షల 7వేల 9వందల 88రూపాయలు వచ్చినవి. పై కార్యక్రమం నందు కిరణ్ కుమార్ రెడ్డి ఇన్స్పెక్టర్. ప్రొద్దుటూరు డివిజన్ ఆలయ ఈఓ నరసయ్య , అర్చకులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ అమౌంట్ ను బ్యాంకులో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగిరెడ్డి మల్లికార్జునరెడ్డి, సుబ్బరాయుడు, గురివిరెడ్డి పాల్గొన్నారు.




# భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య :జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు

ప్రజాభూమి, పులివెందుల



భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయం సులభతరం అవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవనంలో మండలాల మండల వ్యవసాయ అధికారులు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతు భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన సూచించారు. అలా చేయడం వలన రైతులకు వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం జరుగుతుందన్నారు . కాబట్టి ప్రతి ఒక్క రైతు సేవా కేంద్ర సిబ్బంది తప్పకుండా భూమి ఉన్నా ప్రతి రైతుకు విశిష్ట నమోదు సంఖ్యను పూర్తి చేయాలని అలాగే అందరూ కూడా రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు కావలసిన నాణ్యమైన ఎరువులను, విత్తనాలను అందిస్తూ రైతుకు సేవ చేసే దానిలో ఎల్లప్పుడూ ముందు ఉండాలని తెలియచేశారు. అంతకు ముందు మండలాల వారిగా వ్యవసాయ శాఖలో అమల వుతున్న ప్రభుత్వ కార్యక్రమలను సమీక్షించారు. అలాగే రైతులకు యంత్ర పరికరాలు సబ్సిడీతో అందించటం జరుగుతుంది కాబట్టి కావలసిన రైతులకు తెలియచేస్తూ ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, పులివెందుల మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి, అలాగే ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక దాడులు

## - ముగ్గురిపై కేసులు నమోదు - కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎక్సైజ్ ప్రొహిబిషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆకస్మిక దాడులు నిర్వహించి ముగ్గురు అక్రమ మద్యం రవాణా దారులను అరెస్టు చేయడంతో పాటు మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. అక్రమ మద్యం రవాణా అవుతున్నట్లు సమాచారం రావడంతో హిందూపురం స్టేషన్ పరిధిలో హిందూపురం నుండి కొటిపి కి వెళ్ళు దారిలో కొటిపి క్రాస్ రోడ్డు నందు మారుతీ, ప్రభు అను వ్యక్తులు ఒక హీరో ద్విచక్ర వాహనం మీద కర్ణాటక రాష్ట్ర మద్యం హైవార్డ్స్ విస్కీ సుమారు 192 టేట్రా ప్యాకెట్స్ రవాణా చేస్తూ తమను చూసి పరారైనట్లు తెలిపారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. అలాగే చిలమత్తూరుకు చెందిన శివారెడ్డి 96 హైవార్డ్స్ విస్కీ కర్ణాటక రాష్ట్ర మద్యం రవాణా చేస్తుండగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో మొత్తం 188 ప్యాకెట్స్ మద్యం స్వాధీనం చేసుకుని ఒక ద్విచక్ర వాహనం సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుళ్ల నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుళ్ల అంజి, రవీంద్ర, సురేష్, కుమార్, రంగధామ, శివ, సుధాకర్ రెడ్డి , విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సీఐ వివరించారు.



## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి వారి ఆధ్వర్యంలో ఈరోజు అనగా శ్రీరామనవమి పండగ పురస్కరించుకొని ఎప్పటిలా గానే వేసవికాలంలో దాతల సహకారంతో 6వ సారి పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలకు దాహం తీర్చడం కోసం గడియార స్తంభం దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. పండుగ సందర్భంగా తొలి రోజు కాలం, విష్ణువర్ధన్ రెడ్డి శ్రీమతి బ్రాహ్మణి సహకారంతో వడపప్పు పానకం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తండ్రి కందుల నారాయణరెడ్డి , మాలపాటి వెంకట్ రెడ్డి , కుందూరు రమణారెడ్డి, తిరుమల్ రెడ్డి రామిరెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, భీమవరపు వెంకటేశ్వర్ రెడ్డి, గోరంట్ల చిన్న వెంకట్రెడ్డి బత్తుల పుల్లారెడ్డి రెడ్డి సంఘం సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు అందరూ పాల్గొనడం జరిగింది

## బీజేపీ జెండాను ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నా.

### కేపీహెచ్ బి కాలనీలో బీజేపీ జెండా ను ఆవిస్కరించిన డాక్టర్ ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో రమ్య గ్రౌండ్ వద్ద బీజేపీ నాయకులు శ్రీ.ప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం న అట్టహాసంగా జరిగింది.ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు,ఎస్ ఆర్ సి లేబరటిస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి పాల్గొని బీజేపీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించే అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.ఇది పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని డాక్టర్ ఏలూరి అన్నారు.ఈ అవకాశం కల్పించిన కేపీహెచ్ బి బీజేపీ నాయకులు, కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే బీజేపీనాయకులకు,కార్యకర్తలకు శ్రేయో భిలాషులకు,అభిమానులకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు అని డాక్టర్.ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు

## ఎమర్జెన్సీ టైంలో అరెస్ట్ అయిన వ్యక్తిని సన్మానించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



అసెంబ్లీనియోజకవర్గం ఆధ్వర్యంలో 1975 ఎమర్జెన్సీ టైంలో ఎంఐఎస్ఏ కేసు కింద అరెస్ట్ అయిన మార్కాపురం చెందిన తిన్న వెల్లి నరసింహా రావుని వారి ఇంటి వద్ద ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి మాట్లాడుతూ అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఒంటెద్దు పోకడల కారణంగా ఎమర్జెన్సీ విధించిన టైంలో ఎందరో జన సంఘంకార్యకర్తలు జాతీయవాద కార్యకర్తలను చిత్ర హింసలు పెట్టి జైల్లో పెట్టిన కార్యకర్తలలో ఒకరైన టీ నరసింహారావు త్యాగాలు మరచి పోలేనివని మీ అడుగుజాడలలో నడుస్తామని మీ ఆశయాల కోసం పని చేస్తూ ఉంటామని నరసింహారావుకి తెలియ చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదార్తి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ జి సతీష్ శివప్రసాద్ వెంకటేష్ కాసిం నాగరాజు బీసీ సెల్ అధ్యక్షులు దేశపోయిన శ్రీను రాజు తదితరులు పాల్గొన్నారు

## పంచాయితీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి బస్టాండ్ పరిధి లో టవర్ క్లాక్ వద్ద సర్పంచ్ రూప రామ్మూర్తి ఆధ్వర్యంలోమజ్జిగ, త్రాగునీరు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఉష్ణోగ్రతలు పెరిగి డంతో సోమవారంగ్రామపంచాయతీ పరిధిలోబస్టాండ్ టవర్ క్లాక్ వద్ద సర్పంచ్ రూప రామ్మూర్తిఅధ్యక్షతన ఇఓ వెంకటరత్నం నాయుడు ఆధ్వర్యంలో మజ్జిగ, త్రాగునీరుచ లి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు.వేసవిలో స్థానికులతో పాటుగ్రామం మీదుగా ఇతర ప్రాంతాలనుండి రాకపోకలు సాగించేపాదచారులకు ప్రయాణికులకుదాహార్తి ని తీర్చేందుకు సోమవారం చంద్రగిరి గ్రామ పంచాయితీ వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తొలి రోజు మజ్జిగపంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో రామమూర్తి, నాగార్జున, అద్దెమ్మ, శివ, భాస్కర్, లోక, గురునాధంరెడ్డి, దేవ రోజులు, శ్యామల, లక్ష్మిదేవి, గుణశేఖర్ తో పాటు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముంగిలపట్టు గ్రామానికి చెందిన కౌశల్య అనారోగ్యంతో మృతి..!

### కౌశల్య పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం ముంగిలిపట్టు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జలజ అత్త బొట్టు కౌశల్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలసి బొట్టు కౌశల్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, చంగమనాయుడు, చినరాయుడు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళ్లపల్లి ఎల్లమ్మ తల్లి కొలుకుల మహొత్సవం.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం చింతకుంట్ల గ్రామంలో తాళ్లపల్లి ఎల్లమ్మ తల్లి కొలుపుల మహొత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ఎ1 గ్లోబల్ కళాశాల ప్రిన్సిపాల్ చందలూరి శ్రీధర్, ఉపాధ్యాయులు చందలూరి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తుంపాటి రమణల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ JAC చైర్మన్ : మాదాసు రంగనాయకులు, డిప్యూటీజనరల్సెక్రెటరీస్ :దేవలూటి శంకర్, టీవీ వెంకటేశ్వర్లు, తదితరులు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులందరికీ అన్న అంతర్పణ చేయడం జరిగింది.

## మహిళలు అభివృద్ధే మా లక్ష్యం: పులివర్తి సుధా రెడ్డి..!

ప్రజా భూమి, చంద్రగిరి



మహిళల అభివృద్ధే మా లక్ష్యమని చంద్రగిరి శాసన సభ్యులు పులి వర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. చంద్రగిరి దాసరి వీధి, జమండ్ల వీధిలో సోమవారం ఆమె మహిళలు తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సుధా రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి మహిళకు ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి, సంఘాల ద్వారా పూర్తి మద్దతు కల్పించనున్నట్లు ఆమె తెలిపారు.
చిన్న తరహా పరిశ్రమలు, టైలరింగ్, అల్లికలు, డ్రైవింగ్, సెల్‌ఫోన్ రిపేర్ వంటి కోర్సులకు ఉచిత శిక్షణతో పాటు శక్తి యాప్, 1002 అత్యవసర నెంబర్ ద్వారా మహిళల భద్రతపై తెలుగుదేశం పార్టీ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రేషన్ కార్డు, పెన్షన్, ఇంటి స్థలాలు వంటి సమస్యలకు సచివాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. త్రాగునీరు, సైడ్ కాలువలు, అండర్ డ్రైనేజీ, వీధి లైట్లు, సిమెంటు రోడ్ల అభివృద్ధిపై ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకొంటున్నారని దశల వారీగా హామీలన్నీ నెరవేరుతాయని తెలిపారు.ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యం అని ఆమె హామీ ఇచ్చారు. దాసరవీధిలో స్థానికుల సమస్యలు తెలుసుకొని ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసికెళ్లి పరిష్కరించడానికి క్రుషిచేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమన్నారు. పార్టీలకు అతీతంగా చంద్రగిరి అభివృద్ధికి కృషిచేస్తామని, మహిళల్లో చైతన్యం, ఆత్మస్థైర్యం నింపే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహణ అన్నారు.గత ప్రభుత్వంలో కన్నా గంజాయి చాలా వరకు తగ్గింది. పూర్తి నిర్మూలనే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం గోవింద ధామం కొరకు భూమి పూజ ఎమ్మెల్యే చేయనునున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, నాయకులు వి. రమేష్ రెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,డిష్ గోపి నాథ్, కాపు వీధి సునీల్,రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,తులసి రెడ్డి,ఉగ్రాణంగురునాథ్ రెడ్డి, మునిరత్నం రాయల్, మంగాపురం భాస్కర్, మన్సూర్, రాజారాయల్, టైలర్ శంకర్, కేకే మూర్తి, హుస్సేన్, హరి, బుజ్జి, గ్యాస్ నాగరాజ,తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## డ్వాక్రా మహిళలకు కుచ్చుటోపి : సత్య ఫైనాన్స్ కంపెనీ పేరుతో ఘరానా మోసం

ప్రజాభూమి పులివెందుల

పట్టణంలోని ఎర్రగుడిపల్లెలో సత్య ఫైనాన్స్ కంపెనీ కి చెందిన కొంతమంది వ్యక్తులు ఎర్రగుడిపల్లెలో మహిళా స్వయం సహాయ బృందాల మహిళలకు 2000 రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లిస్తే ఒక గంట లో 50,000 రూపాయలు ఇస్తామని చెప్పి సుమా రు 18 మంది దగ్గర నుంచి 2000 రూపాయ లు అకౌంట్లో వేయాలని చెప్పారు. దీంతో కూలి పనులకు వెళ్లే మహిళలు అందరూఎర్రిగుడిపల్లెలో కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నారు.మహిళల దగ్గరికి వెళ్లి మా కంపెనీ కర్నూలు,నంద్యాల, కడప,తిరుపతి,నెల్లూరు విజయవాడ,విశాఖపట్నం తో పాటు తెలంగాణ వ్యాప్తంగా మహిళా స్వయం సహాయ బృందం సభ్యులకు రెండు వేల రూపాయలు మా అకౌంట్లో వేయాలి వేస్తే 50000 ఇస్తున్నామని అదే మాదిరి గా మీకు కూడా ఇస్తామని నమ్మబలికారు. సుమారు 18 ఒక్కొక్కరు 2000 చొప్పున సుమారు 12 మంది వారి అకౌంట్ లోకి వేశారు ఒక బ్యాంకు అధికారులకు డౌట్ రావడంతో. అకౌంట్లు వేసే మహిళలకు ఈ విషయాన్ని తెలియజేశారు. దీంతో మిగిలిన స్వయం సహాయక మహిళలు డబ్బులు వేయకుండా నిలిపివేశారు. కష్టపడి పని చేసుకునే కుటుంబాలు పోషించుకుంటున్న మహిళలకు సత్య కంపెనీకి చెందిన కొంతమంది వ్యక్తులు ఇలా చేయడం ఏమిటని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు

## శ్రీ కోదండరాముని సేవలో ఎమ్మెల్యే దగ్గుపాటి

### లక్ష్మీనగర్ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

### భక్తులకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము



స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోదండరాముని సేవలో గడిపారు. నగరంలోని లక్ష్మీ నగర్ లోగల శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు రెండవ రోజు సోమవారం కూడా ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలయంలోని శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులు స్వయంగా భోజనం వడ్డించారు. భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలపై శ్రీ కోదండ రాముని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీరామనవమి వేడుకలు గతంలో ఎప్పుడూ లేనివిధంగా నగరంలో ఘనంగా జరిగాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడి కోనంకి గంగారామ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, కార్పొరేటర్ జనబలం బాబా, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, కొండన్న, టిడిపి నాయకులు ఓంకా రెడ్డి, కృష్ణం రఘు, ఆలయ కమిటీ సభ్యులు బలరాం, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణపై విచారణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని మహాత్మా గాంధీ ఉన్నత పాఠశాలలో (ఎంజీఎం) పాఠశాల హెచ్ఎం నిర్లక్ష్యంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. పాఠశాలలో 648 విద్యార్థులు ఉంటే అందులో సగం మంది సైతం మధ్యహ్న భోజనం తినడం లేదంటే ఎంత నిర్లక్ష్యంగా ఉందో ప్రతి ఒక్కరికి తెలిసిందే. ఈ విషయంపై ప్రజాభూమి దినపత్రికలో శనివారం వార్త ప్రచురితమైంది. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించారు. దీనిపై సమగ్ర విచారణ చేసి నివేదికను సమర్పించాలని స్థానిక మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. దీంతో సోమవారం ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్న లక్ష్మి లు పాఠశాల హెచ్ఎం సామ్రాజ్యం, భోజన ఏజెన్సీ నిర్వాహకులు తిరుపతయ్యతో వివరాలను సేకరించారు. ఈ విషయంపై విచారణ అధికారిణిగా ఉన్న ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ, ఇద్దరి వద్ద నివేదిక తీసుకుని పూర్తిస్థాయి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. అయితే ఈ విచారణలో అధికారులు అవినీతికి పాల్పడిన హెచ్ఎం కు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మధ్యాహ్న భోజనంతో పాటు ఈ పాఠశాలలో జరిగిన నాడు నేడు పనులపై సైతం సమగ్రంగా దర్యాప్తు జరిపితే లక్షల్లో జరిగిన అవినీతి సైతం బయటపడే అవకాశాలు ఉన్నాయి.

## వైభవంగా సీతారాముల వసంతోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి రుక్మిణీ పాండురంగ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం వసంతోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దేవాలయంలోని మూలవిరాట్లను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే దేవాలయాలలో ఉత్సవ విగ్రహాలను ఉంచి ప్రత్యేకంగా అలంకరించి వేద పండితులు మంత్రోచ్చారణ వసంతోత్సవాన్ని నిర్వహించారు. దేవాలయంలో మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. అలాగే భక్తులకు ముత్యాల తలంబ్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లా లక్ష్మి కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రీ సర్వే పురోగతిని పరిశీలించిన ఆర్డీవో

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని నక్కలపల్లి, తూమకుంట గ్రామాలకు సంబంధించిన రీ సర్వే వివరాలను సోమవారం పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఇప్పటివరకు నిర్వహించిన రిసర్వే వివరాలను, సంబంధించిన దస్త్రాన్ని తహసిల్దార్ వెంకటేష్ తో చర్చించారు. ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి తోడు జాతీయ రహదారి 716 కు సంబంధించి ముద్దనూరు నుండి గోరంట్ల టు హిందూపురం కు సంబంధించిన పురోగతిని కూడా తహసిల్దార్ తో చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్టాక్ పాయింట్లు తనిఖీచేసిన అధికారులు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా 2025 -26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందజేసే విద్యామిత్ర కిట్ మండల స్టాక్ పాయింట్ ను రాష్ట్ర పరిశీలకులు పుల్లట రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన మార్కాపురం మండల స్టాక్ పాయింట్ ను ఈ ఉదయం రాష్ట్ర పరిశీలకులు పుల్లట రమేష్ కుమార్ సమగ్ర శిక్ష సీఎమ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల స్టాక్ ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారిని కే శర్వాణి ఆధ్వర్యంలో రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ ను బద్ర పరచడానికి ఏర్పాటు చేసిన మండల స్టాక్ పాయింట్ నకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆరు గదులను కేటాయించడం జరిగింది.విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో అన్ని మండల స్టాక్ పాయింట్లు రాష్ట్ర పరిశీలకులు తనిఖీ చేసి నివేదికను సమర్పించనున్నారు.విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫామ్,షూ,బ్యాగ్ తదితర విద్యామిత్ర కిట్స్ నాణ్యత విషయంలో అలాగే పంపిణీ ఏర్పాట్లు స్టాక్ పాయింట్స్ విషయంలో విద్యా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ కనపరచడం తెలిసిందే అందులో భాగంగా మార్కాపురం మండల స్టాక్ పాయింట్ ను తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలకులు పుల్లట రమేష్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.సీసీ కెమెరాలు ఉండటం స్టాక్ పాయింట్ కు అదనపు వనరుగా వారు పేర్కొన్నారు.ఈ పరిశీలన బృందంలో స్టాక్ మండల స్టాక్ యూనిట్ బాధ్యులు మండల విద్యాశాఖ అధికారిని కే శర్వాణి సమగ్ర శిక్ష సీ యం ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి,సి ఆర్పీ సతీష్ ఉపాధ్యాయులు,ఓ.వీ.వీరారెడ్డి,జి.యల్ రమేష్,నరసింహ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677